ప్రొ. వడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పాపయ్యపేట చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 62 | వెల : 4 | శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



# సాంకేతికరంగంలో సత్తాచాటాలి

- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, 13 :** యువత సాంకేతి క రంగంలో తమ సత్తాను చాటా లని, అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్త రణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించ నున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం

వివరాలు 2లో

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

- నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా



వివరాలు 2లో



# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

- రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
- ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
- ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
- చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

**వాషింగ్టన్,ఫిబ్రవరి 13 :** అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి

వివరాలు 2లో

# స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

- లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?
- రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏం చేస్తారు..?
- ఎక్స్‌వేదికగా బ్యాంకు సిబ్బందిపై తీరుపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, 13 :** రైతులపై బ్యాంకు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండి పడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులం దరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీరలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని..



రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతు కు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా..

వివరాలు 2లో

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



## - కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు

వివరాలు 2లో

# బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

- క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
- కెటిఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపిం చారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది.

వివరాలు 2లో

# ముగిసిన ఎంఎల్‌సీ నామినేషన్ల ఉపసంహరణ



వివరాలు 2లో



వివరాలు 2లో

# మాలలతో మాదిగలే తట్టుకోలేదు...

- మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?
- రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి
- మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా : మందకృష్ణ మాదిగ

# కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

- సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**కరీంనగర్,ఫిబ్రవరి 13 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్ని ంటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వక పోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగి ంచినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపిం చుకోవాలన్నారు. కరీం



నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి.

వివరాలు 2లో

## సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలి పారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు. అప్పట్నుంచి మణిపూర్ రావణకాష్టంలా మండుతూనే ఉంది. ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైందని సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన విధిస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీ లోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థా నిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## చిలుకూరు పూజారిపై దాడికేసు

**- పోలీసుల అదుపులో మరో ఏడుగురు**

**రంగారెడ్డి, 13 ౯:** మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసు లో మరో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు తూర్పు గోదావరి, భద్రాచలం జిల్లాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. దాడి జరిగిన తర్వాత పరారీలో ఉన్న నిందితులలో గురువారం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత శుక్రవారం రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి జరిగిన తర్వాత ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరికొంత మందిని అరెస్టు చేశారు. దీంతో మిగతా నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**కామారెడ్డి,ఫిబ్రవరి 13 :** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కామారెడ్డి ఎస్పీ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ఏరియాలను ఎస్పీ పరిశీ లించారు. గతేడాది కాలంగా ఎక్కువగా యాక్సిడెంట్లు జరి గిన ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ప్రమాదాల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీ ఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసు కున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధి కారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామం లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# పోచంపల్లికి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు

**● నాలుగు రోజుల్లో తమ ముందు హాజరుకావాలని వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** కోడిపందేల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు గురువారం నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/ఏలో ఈ ఫార్మ్‌హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి. కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

# హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

**● సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ**

**హైదరాబాద్,ఫిబ్రవరి 13:** హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది.



ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభు త్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదు ర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది.

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

**● నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**

**● విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల ఉపసంహరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం(ఫిబ్రవరి 13) ముగిసింది. మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో 15 మంది ఉపసంహరించుకోగా, 56 మంది బరిలో నిలిచారుర. అలాగే మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ -కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఒకరు నామినేషన్‌ను ఉపసంహరించుకోగా, 15 మంది పోటీలో ఉన్నారు.దాంతోపాటు వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి ముగ్గురు నామినేషన్లు ఉపసంహరించుకోగా, 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈనెల 10వ తేదీతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది.నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో వరకు గడువు ఉంది. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

# మాలలతో మాదిగలే తట్టుకోలేదు...

**● మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?**

**● రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి**

**● మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా : మందకృష్ణ మాదిగ**



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గమే మాలలతో తట్టుకోలేకపోయిందని, వర్గీకరణ గ్రూపు-3లో ఉన్న మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ వర్గీకరణ సరైందని, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చెప్పారన్నారు. జాతీయ మహార్ నేతకాని ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేదిక నాయకులు నారాయణ దుర్గే మహార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహార్, నేతకానిలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి రిజర్వేషన్ కేటాయించాలనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మహార్, నేతకాని కులాలకు అన్యాయం జరగకుండా చూస్తానన్నారు. దళితుల జీవితాలను బాగు చేసిన అంబేద్కర్ మహార్ జాతికి చెందిన వారేనన్నారు. దళితులలో 59 కులాలకు దక్కాల్సిన వాటాను ఒక్క మాల కులమే ఇప్పటి వరకు అనుభవించిందని ఆరోపించారు. సర్టిఫికెట్‌ల కోసం మహార్, నేతకానిలు తమ అస్థిత్వం కోల్పోవద్దని, తహసీల్దార్‌ల ద్వారా కుల సర్టిఫికెట్ సాధించుకోవాలని సూచించారు.

# సరైన పత్రాలు లేని పది వాహనాలకు జరిమానా : మాచెర్ల ఆర్టీఓ శేషు రెడ్డి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కూలీల ఆటోలలో అధిక సంఖ్య జనాభాను ఎక్కిస్తే జరిమానా విధించడం జరుగుతుందని మాచర్ల ఆర్టీఓ శేషు రెడ్డి అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలోని వినుకొండ రహదారిలోని సాగర్ మెయిన్ కెనాల్ వద్ద సరైన పత్రాలు లేని పది వాహనాలకు గురువారం జరిమాణ విధించడం జరిగిందని శేషు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఇన్సూరెన్స్ ని కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రత్యేకంగా ఆయన కోరారు. ప్రమాదవశాత్తు మరణిస్తే తమపై ఆధారపడిన కుటుంబమైన బతుకుతుందని అయన అన్నారు. రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని అన్నారు. సూచనలు పాటించటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాచర్ల ఆర్టీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# మనోవేదనకు గురై ఆత్మ హత్యకు పాల్పడిన అన్నదాత

## మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మిర్యాలగూడ 1వ,రూరల్ పియస్ ఎస్సై



**మిర్యాలగూడ 13 ఫిబ్రవరి, ( న్యూస్ 9 )**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ ప్రాంతానికి చెందిన ఎర్రకాలువ తండా గ్రామవాసి నానావత్ హర్యా తండ్రి 50 సంవత్సరాల గల వ్యవసాయదారుడు అప్పుల బాధ తాలలేక దానితోపాటుగా తన ఒక ఎకరా పది గుంటల వరి పొలంకు సాగునీరు సరైన సమయంలో అందక పోవడంతో అనేక రకాలతో గురవుతూ వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మిర్యాలగూడ పట్టణ 1వ,రూరల్ ఎస్సై పి.లోకేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఒకానొక పత్రిక ప్రతినిధులకు వివరించడం జరిగింది.మృతుడికి కుమార్తె అరుణ,భార్య లక్ష్మి దంపతులు తమకు ఉన్న 1:10 గుంటల భూమిని వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలియజేయడం జరిగింది.తన బిడ్డకు గురువారం ఉదయం ఫోన్ చేసి తనను చూడాలని ఉన్నదని ఇంటికి రమ్మని చెప్పి తన పొలం వద్దకు తర్వాత వెళ్లి వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడని తెలియజేస్తూ ఇట్టి అంశంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతికి గల పూర్తి కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.

# పల్నాడులో లెదర్ పార్క్ ఏర్పాటుకు సహకరించండి

## -ప్రాజెక్ట్ ప్రతినిధులతో మినిస్టర్ టీజీ భరత్ ను కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

మంగళగిరిలోని ఏపీఐఐసీ భవంతిలో మంత్రి గారిని కలిసి ప్రాజెక్ట్ ఆవశ్యకతను వివరించారు. స్థల పరిశీలన విషయాలను, ప్రాజెక్టుతో జరిగే లబ్ధిని, ఉపాధి అవకాశాల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లాలో లెదర్ పార్క్ ఏర్పాటు కోసం టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంత గానో కృషి చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి వచ్చిన విదేశీ ప్రతినిధులతో కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను కలిసి ప్రాజెక్ట్ ఏర్పాటు సహకరించాలని అభ్యర్థించారు. గురించి మంత్రి టీజీ భరత్ తో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చర్చించారు. అలాగే ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈవో సాయి కాంత్ వర్మ గారిని, నరసరావుపేట ఎంపీ లావు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు గారితో కూడా ఈ లెదర్ పార్క్ ప్రాజెక్టు గురించి ప్రతినిధులతో కలిసి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

## కాసాల గ్రామ శివారులో కబ్జాదారుల జాతర హత్నూర మండల రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి విచ్చలవిడిగా అక్రమ దారులకు ఆగడాలకు అడ్డే లేదు పేరుకే పేదలు ప్రభుత్వం భూమిలో ఏసీ రూములు ఫామ్ హౌస్ లుప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ గోడలు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు





**న్యూస్ 9 తెలుగు దినపత్రిక ఫిబ్రవరి 13**
హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో 336/93లో ఉన్న అసైన్డ్ భూమిని కొన్న అమ్మిన అమ్మిన వారిపై చట్ట రిత్యా నేరం కేసులు నమోదు చేస్తామని గతంలో హత్నూర మండల తాసిల్దార్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన భూమిని పంట పండించుకోవడానికి మాత్రమే అన్నారు నూతన భూ చట్టాన్ని ఆసరాగా ప్రాబ్బపాలతో మళ్లీ నూతన పట్టా పాస్ పుస్తకాలతో రికార్డులోకి వచ్చినట్లు తెలుస్తుంది స్థానిక రెవెన్యూ అధికారులు నేతలు సహాయంతో చక్రం తిప్పి తప్పుడు పతలతో తిరిగి రికార్డులోకి వస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి భూమిని ఒక వ్యక్తి నోటరీ చేసుకొని అసైన్డ్ ల్యాండ్ అగ్రిమెంట్ చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలం నుండి భూములకు రెక్కలొచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వం భూమి ఖాళీగా కనిపించిందా ఇక అంతే సంగతులు పక్కా రికార్డులు మరో పక్క పేదల భూములు కబ్జా కోరులో ముంచేస్తున్నారు కోట్లకు విలువ చేసే భూములను ఏదేచ్ఛంగా కబ్జాకు గురి చేస్తున్నారు కొంతమంది దళారులు ఇప్పుడే అదే పరిస్థితి నెల కొన్ని కాసాల గ్రామం శివారిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రభుత్వం అధికారుల అండ దండలతో రాజకీయ నాయకుల ప్రమేయంతో యదేచ్ఛంగా కబ్జా చేసి రుణములు నిర్మించి బిల్డింగ్స్ మరియు కాసాలా గ్రామపంచాయతీ పర్మిషన్లు లేకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసైన్మెంట్ పేరుతో కబ్జా చేయగా మరి కొంత మంది డూప్లికేట్ డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వం భూముల్లో పోగా వేశారు. దీనికి ప్రధాన సూతదారులు రెవెన్యూ ఆఫీసర్లు కారణం అంటున్న బహిరంగ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం భూమి సర్వే చేసి దాని చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ కాసాల గ్రామ ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మార్వో రెవెన్యూ సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రభుత్వ భూమిని చర్చించి ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఫామ్ హౌస్ ప్రహరీ ఫెన్సింగ్ తొలగించివేయాలని అంటున్నారు. నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు చేపట్టి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని అంటూ కాసాల గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులతో శాసనసభ్యులు జూలకంటి ముఖాముఖి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. గురువారం కారంపూడి మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, మునుగోటీ సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్ యాదవ్,కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ,బొల్లినేడి శ్రీనివాసరావు, పంగులూరి లక్ష్మయ్య,కిలారి పవన్, బొల్లినేడి హరికృష్ణ, దోర్నాల బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి

**మంథని, చేరాలరవీందర్, ఫిబ్రవరి -13( న్యూస్ 9):**
జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి రోజైనా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో పి హెచ్ సి ముత్తారంలో కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాల చివరి రోజు కార్యక్రమమును జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పి హెచ్ సి పరిధిలోని కుష్టు వ్యాధిగ్రస్తులకు చెద్దర్లు, బెడ్ షీట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కుష్టు వ్యాధి పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అవగాహన కల్పించడం జరిగినది. కుష్టు వ్యాధి అనేది సామాన్యమైన అంటువ్యాధి, ఇది బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది. ఈ వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి. ఈ వ్యాధిని త్వరగా గుర్తించినట్లైతే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు చర్మం పైన స్పర్శ లేనటువంటి రాగి రంగులో లేదా గోధుమ రంగులో పాలిపోయిన ,మొద్దు బారిన మచ్చలు. ఇవి ఉన్నట్లయితే అనుమానించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించ గలరు. ఈ వ్యాధి శాపము, పాపము ద్వారా రాదు మరియు వంశ పారంపర్యంగా కూడా రాదు అని అన్నారు. 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని వారు కోరడం జరిగింది.కుష్ఠ వ్యాధి పై అవగాహనా కల్పించి, ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమము లో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్



కిరణ్ కుమార్, పి.హెచ్. సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్ రావు, డిపిఎమ్ఓలు సువార్త, రమేష్, దేవి సింగ్, పీహెచ్ సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అవ్వ,తాతలకు తోడు నీడ మోడీ ప్రభుత్వం

## బిజెపి పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
"ఆయుష్మాన్ వయ వందన యోజన" పథకం ద్వారా 70 సంవత్సరాలు పైబడిన అన్ని వర్గాలకు చెందిన అవ్వ, తాతలకు 10 లక్షల రూపాయల "ఆరోగ్య భీమా" ప్రియతమ ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం అందిస్తుంది. అని బిజెపి పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ తెలిపారు.రాష్ట్రంలో 26



లక్షల మంది ఈ పథకము ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు.

# పట్టభద్రుల, టీచర్స్ ఎన్నికలలో బిజెపి విజయం ఖాయం

**గంగాధర, ఫిబ్రవరి 13 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర మండలం మధుర నగర్ లో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి వైద రామానుజన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి కోశాధికారి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి శాంత కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయే ఎమ్మెల్సీ,టీచర్స్ ఎన్నికల సన్నాక సమావేశంలో ఈరోజు ముఖ్య అతిథులు మాట్లాడుతూ.నిరుద్యోగ,యువతీ,యువకులు మరియు ఉద్యోగులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సి అంజి రెడ్డి ని, మల్క కొమరయ్య విజయం కోసం స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,టీచర్ ఎన్నికల్లో అంజి రెడ్డి గారినీ, మల్కా కొమురయ్య గారిని గారి విజయం నల్లేరుపై నడికే అని బిజెపి కార్యకర్త,నాయకులకు ప్రతి ఒక్కరు గెలుపు కోసం కృషి చేయాలని.కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్లని నిరుద్యోగులను,317 జీవో ద్వారా ఉద్యోగులను మోసం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ,టిఆర్ఎస్ పార్టీమోసం చేసిందని అన్నారు. నియోజకవర్గంలో పట్టభద్రులైనటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు స్కేల్ డెవలప్మెంట్ సెంటర్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తన ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని ఈ సందర్భంగా అన్నారు,

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాణ్యతను గెలవాలి వ్యాపారంలో ఎదగాలి



**షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకులు వై రవీందర్ యాదవ్ షాద్ నగర్ లో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్**

(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 13
షాద్ నగర్ లో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ యజమాని శివశంకర్ యాదవ్ కు అభినందనలు తెలిపిన యువ నేత ప్రజల ఆకలి తీర్చే హెూటల్ నిర్వహణకు సంబంధించి నాణ్యత అత్యంత ప్రధానమని, దానిని సాధించగలిగితే వ్యాపారంలో ఇంతింతై ఎదుగుతారని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగి వ్యాపారంలో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎస్సిహెచ్ చైర్మన్ విట్టల్, హలో వెంకట్ రెడ్డి, దేవేందర్ యాదవ్, హలో కోస్గి శీను, రాజేంద్ర గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# వీరాంజనేయ స్వామి క్యాలెండర్ను ఆవిష్కరించిన పత్తిపాటి



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలో వేంచేసియున్న వీరాంజనేయ స్వామి దేవస్థానం 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆంజనేయ స్వామి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రత్తిపాటి, శనివారం అనగా 15వతారీఖున జరుగు ఉత్సవాలకు మాజీ మంత్రి వర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన కెల్లంపల్లి అచ్చయ్య మిత్ర మండలి, ఆలయ ధర్మకర్త కాట్రు శ్రీనివాసరావు, గణపవరం గ్రామం నందు ప్రత్తి పాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న బస్ షెల్టర్కు సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ చాపలమడుగు రామకృష్ణ ని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సన్మా నించడం జరిగింది.

# మహాశివరాత్రికి కోటప్పకొండ లో ప్రతిష్ట బందోబస్తు

**మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీ త్రికోటేశ్వర స్వామి వేంచేసిన కోటప్ప కొండ పరిసరాలను పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఐపీఎస్ మరియు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్. ఈ నెల (ఫిబ్రవరి26-2025) జరగనున్న కోటప్పకొండ తిరునాళ్ళ బందోలబస్తుకు పోలీస్ అధికారులుసన్నద్ధంగా వుండాలని ఆదేశించిన శ్రీ గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపీఎస్.**

మరల ఆ విధమైన సమస్య ఉత్పన్నమవకుండా చూడాలని సూచించారు. రోడ్లు మరియు భవనాల శాఖ వారి సమన్వయంతో ఎక్కడైనా రోడ్లు వెడల్పు చేయించడం, రోడ్డు మార్గాలలో అవాంతరాలు వుంటే తొలగించడం, చిన్న చిన్న బ్రిడ్జి లు మరియు కల్వర్టులను బాగు చేయించడం మొదలగు పనులు చేయించాలని సూచించారు. ఆలయ అధికారులతో మాట్లాడి కొండ పైన ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుడి చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని సూచించారు. ప్రభలు నిలుపు ప్రదేశాలు పరిశీలించి, ప్రభలు వచ్చినప్పుడు ఎటువంటి అవాంతరాలు ఎదురవకుండా, ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవకుండా ఉండేందుకు తగినంత మంది పోలీస్ సిబ్బందిని కేటాయించి తగిన చర్యలు తెసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ఐజి, శ్రీ ఎస్పీ పాటు అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ జె.వి

న్యూస్9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
కోటప్పకొండ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి పార్కింగ్, స్నానాల ఘాట్, ప్రభలు నిలుపు ప్రదేశము, బస్సులు నిలుపు ప్రదేశాలను శ్రీ ఐజి, శ్రీఎస్పీ మరియు నరసరావుపేట డిఎస్పి నాగేశ్వరరావు స్వయంగా చూపించి వాటి వివరాలను తెలియజేసినారు. అనంతరం శ్రీ ఐజి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తిరునాళ్ళకు సంబంధించి



వివిధ ఏర్పాట్లు (వాహన రాకపోకలు, వాహనాల పార్కింగ్, భక్తుల కోసం క్యూ లైన్ల ఏర్పాటు, ప్రభలు నిలుపు ప్రదేశాలు ఎంపిక మొ"నవి) కొరకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవా అని పోలీస్ అధికారులకు ఆదేశించిన శ్రీ ఐజి .గత సంవత్సరం తిరునాళ్ళ సమయంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తితే, దానికి కారణం తెలుసుకుని ఈ సంవత్సరం సంతోష్ గారు, అదనపు ఎస్పీ (ఏ ఆర్). వి సత్తిబాబు , నరసరావుపేట డిఎస్పీ కె. నాగేశ్వరరావు , ఏ.ఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి , ఎస్బి సీఐ 1 బందారు సురేష్ బాబు , ఎస్బి సిఐ 2 పి. శరత్ బాబు , నరసరావుపేట రూరల్ సీఐ పి. రామకృష్ణ , నరసరావుపేట 2 వ పట్టణ సీఐ హైమారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా చిరు వ్యాపారస్తులు వ్యాపారాలుసుకోవాలి

**మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**

న్యూస్ 9 మంగళగిరి:-
స్కూలు కాలేజీలు వదిలే సమయంలో ఆత్మకూరు జంక్షన్ వద్ద రోడ్లు వెంబడి బండ్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. రోడ్లు వెంబడి చిరు వ్యాపారస్తులు బండ్లు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రోడ్డుమీద పెట్టడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం జరుగుతుంది. చిరు వ్యాపారస్తులు నాలుగు వైపులా రోడ్ల వెంబడి దుకాణాలను మార్జిన్ దిగువన పెట్టుకోవాలి. చిరు వ్యాపారస్తులు, దుకాణదారులు రోడ్డు కిరువైపులా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని మంగళగిరి గ్రామీణ ఎస్సై వెంకట్ హెచ్చరించారు. గురువారం మంగళగిరి మండలం ఆత్మకూరు జంక్షన్ వద్ద స్కూల్లో, కాలేజీలు వదిలే సమయంలో రోడ్లు వెంబడి చిరు వ్యాపారస్తులు రోడ్ల మీద బండ్లు పెట్టడం వలన, విద్యార్థులు ఆ వైపుగా వెళ్ళుటకు ఇబ్బందులు కలుగుతున్నాయని దానివల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని, వాహనదారులు, పాదాచారులు వెళ్ళుటకు ట్రాఫిక్ అంతరాయం కలగటం వలన ఇబ్బందికరంగా పరిస్థితులు ఉన్నాయని, చిరువ్యాపారస్తులు మార్జిన్ కు దూరంగా తమ తమ వ్యాపారాలను చేసుకోవాలని ఆయన వ్యాపారస్తులకు సూచనలు చేశారు. రోడ్ల మీద పెట్టడం వలన నాలుగు వైపులా



కూడా ట్రాఫిక్కు ఇబ్బంది కలగడమే కాకుండా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై వెంకట్ వారిని హెచ్చరించారు. చిరు వ్యాపారస్తులు ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా రోడ్డుకి మార్జిన్ దిగువునా వ్యాపారాలు చేసుకోవాలని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ రోడ్ల వెంబడి చిరు వ్యాపారస్తులకు సూచనలు చేశారు.

# రాష్ట్రస్థాయి సెమినార్ కం గేమ్స్ లో ఓవరాల్ గా నిలిచిన ఉమ్మడి గుంటూరు జిల్లా

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-
ఏ పి పి ఈ టి%ఢ% ఎస్ ఏ పి ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8, 9, 10 తారీఖున లో కాకినాడలో జరిగిన 13 ఉమ్మడి జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి సెమినార్ కం గేమ్స్ పోటీలు జరిగినట్లు పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు బి ఐ స్వర్ణ రాజు, ప్రధాన కార్యదర్శి పి ఖాదర్ మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరఫున పాల్గొని ఎక్కువ బహుమతులు సాధించుకొని వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్, పల్నాడు జిల్లా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రామయ్య, మాజీ స్కూల్ గేమ్స్ సెక్రటరీ చిరంజీవి రావు, అసిస్టెంట్ స్కూల్ గేమ్ సెక్రెటరీ రాధాకృష్ణమూర్తి మరియు వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పురుష వ్యాయామ ఉపాధ్యాయులు గెలుపొందినవి వాలీబాల్ మొదటి స్థానం, క్రికెట్ మొదటి స్థానం, కబాడీ ద్వితీయ స్థానము, షటిల్ బ్యాట్మెంటన్ 40 సంవత్సరాల పైబడిన విభాగంలో డబుల్ ఫస్ట్ ప్లేస్, 40 సంవత్సరాల లోపు విభాగంలో డబుల్ ఫస్ట్ ప్లేస్, మిక్స్ డబుల్స్ ఓపెన్ క్యాటగిరీలో ద్వితీయ స్థానం,చెస్ విభాగంలో ద్వితీయ స్థానం పురుషుల అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరి విభాగంలో జావిలిన్ మొదటి స్థానము, లాంగ్ జంప్ మొదటి, ద్వితీయ, తృతీయ స్థానములు, హై జంపు ద్వితీయ స్థానం, 800 పరుగు పందెంలో మొదట మరియు తృతీయ స్థానములు, 40 సంవత్సరాల పైబడిన విభాగంలో హై జంపు మొదటి స్థానము, లాంగ్ జంప్ మొదట మరియు ద్వితీయ స్థాన ములు,జావలింతో ద్వితీయ స్థానము, 50




సంవత్సరాల పైబడిన విభాగంలో స్పీడ్ వాక్ మొదటి స్థానం, జావలిన్ త్రో మొదటి స్థానం లలో బహుమతులు సాధించారు.మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు సాధించిన బహుమతులు షటిల్ బ్యాట్మెంటన్ 40 సంవత్సరముల పైబడిన విభాగంలో సింగిల్స్ మరియు డబుల్సలో రెండింటిలోనూ మొదటి స్థానము, వాలీబాల్ ద్వితీయ స్థానం, త్రోబాల్ ద్వితీయ స్థానము అథ్లెటిక్స్ విభాగంలో ఓపెన్ క్యాటగిరి 100 మీటర్స్ పరుగు పందెం మొదటి మరియు ద్వితీయ స్థానములు,400 మీటర్స్ పరుగు పందెం విభాగంలో మొదటి మరియు ద్వితీయ స్థానములు, లాంగ్ జంప్ లో మొదటి మరియు ద్వితీయ స్థానములు, 4ఐ100 రిలే విభాగంలో మొదటి స్థానము,40 సంవత్సరాల పైబడిన విభాగంలో షాట్ పుట్ మొదటి స్థానము, జావలిన్ త్రో మొదటి స్థానం,100 మీటర్స్ తృతీయ స్థానం లలో బహుమతులు సాధించారు.

# కమ్యూనికేషన్ నైపుణ్యాలను ఎంపొందించుకోవాలి

విస్సన్నపేట: న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)
తిరువూరు నియోజక వర్గంలోని శ్రీ వాహిని ఇంజనీరింగ్ కాలేజీ ప్రథమ సంవత్సర బీటెక్ విద్యార్థిని విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహించటం సంతోషిస్తున్నానని ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు తెలిపారు. తెలుగు భాషతో పాటు ఇంగ్లీష్ భాషలో కూడా అత్యంత నైపుణ్యాన్ని విద్యార్థులు కలిగి ఉన్నప్పుడే భవిష్యత్ కాలంలో ఉన్నత స్థాయిలో రాణిస్తారని తెలియజేశారు. తాను కూడా ఒకప్పుడు తెలుగు మీడియంలోనే చదువుకున్నానని ఆ తదుపరి ఆంగ్లభాషలోనూ మంచి నైపుణ్యాన్ని సాధించానని తెలియజేశారు.ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విలువైన సమయం విద్యార్థినీ విద్యార్థులకు కేటాయించినందుకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాహిని కళాశాల ఆంగ్ల విభాగ ఆంగ్ల విభాగానికి సంబంధించిన అధ్యాపక బృందం మరియు సైన్స్ అండ్ హుమానిటీస్ వి. జె. మోజెస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.నాగేంద్రబాబు పాల్గొన్నారు



# మాచర్ల నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్లు ఎంతమంది ఉన్నారంటే



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** మాచర్ల నియోజకవర్గం పరిధిలో పట్టభద్రుల ఓటర్లు 7,252 మంది ఉన్నారని మాచర్ల మండల తహసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాచర్ల పట్టణంలో 2,317 ఓటర్లు, దుర్గి మండలంలో 990 ఓటర్లు, కారంపూడి మండలంలో 1,058 ఓటర్లు. మాచర్ల రూరల్ 1,079 ఓటర్లు, రెంటచింతల 833 ఓటర్లు, వెలుగు మండలంలో 970 ఓటర్లు ఉన్నట్లు, ఇతర ప్రాంతాల్లో ఐదు ఓట్లు ఉన్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 13, (న్యూస్ 9):** కొలిమిగుండ్ల మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ముఖ్యఅతిథిగా రెవెన్యూ అధికారులు వీఆర్వో నారాయణరెడ్డి, సచివాలయ కార్యదర్శిపర్వేజ్, ఇంజనీర్ అసిస్టెంట్ రఘురాం, సర్వేయర్ సురేష్, పాల్గొన్నారు. విఆర్ఓ నారాయణరెడ్డి గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో భూ రీ సర్వే గురించి అధికారులు చర్చించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి, పెద్ద రామ సుబ్బారెడ్డి,కట్టుబడి రామ్మోహన్, వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, బాల కంబయ్య, సుధాకర్, నరసింహులు, రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ చర్యల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని / పెద్దపల్లి,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి-13 ( న్యూస్ 9):** బాలల సమస్యలపై ఫిర్యాదులు అందించేందుకు 1098 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ లో బాలల సంరక్షణ చర్యల పై సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలల పై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమన్వయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని ఇటుక బట్టీ లలో పని చేసే పిల్లలు గుర్తించి వారికి విద్య అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లల ద్వారా జరిగే భిక్షాటన వివరాలు,



బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కడైనా కనబడితే 1098 కు ఫోన్ చేసి వివరాలు అందించాలని అన్నారు.అనాథ పిల్లలను బాల సదనంలో చేర్పించ వచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ రంగంలో భారీ పెట్టుబడులు




**హైదరాబాద్,ఫిబ్రవరి 13(న్యూస్ 9):** తెలంగాణ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 3,200 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైసెస్ లో జరిగిన అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కాన్క్లేవ్‌లో ఈ మేరకు ఒప్పందం కుదిరింది.రాష్ట్రంలో అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద 2,659 యూనిట్లను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రాసెసింగ్ యూనిట్లు, గిడ్డంగులు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఉన్నాయి. రైతులకు 3 శాతం వడ్డీ రాయితీతో రుణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పథకం కింద నిజామాబాద్, ఖమ్మం, సిద్దిపేట జిల్లాలు ఉత్తమ పనితీరు కనబరిచాయి.

# విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలి

### విద్యుత్ శాఖ పై రివ్యూ
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత , ఫిబ్రవరి-13 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గురువారం విద్యుత్ శాఖ పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన విద్యుత్ సరఫరా పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 266 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని, పెండింగ్ ఉన్న 47 అంగన్వాడి కేంద్రాల పనులు 3 రోజులలో పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26 అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా లైన్ వేసి విద్యుత్ సరఫరా కల్పించాలని, ఈ పనులను వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ పెద్దపల్లి మాధవరావు, మంథని డీఈ ప్రభాకర్, పెద్దపల్లి డిఈ తిరుపతి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### జొరిగల శ్రీనివాస్ అధ్యక్షులు
### తెలంగాణ మేదరి మాహేంద్ర సంఘంలి

**న్యూస్ 9 హైదరాబాద్:-**స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని తెలంగాన మేదరి మహేంద్ర సంఘం స్వాగతిస్తుంది. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిల బెట్టుకోవాలని కోరుతున్నాం. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతున్నాం. బీసీ సర్వే సంపూర్ణంగా పూర్తి అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో ఎస్ఐలు హనుమంతు , అనుదీప్ లు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 500 గ్రాముల ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్దనుండి రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వారిని దర్యాప్తు నిమిత్తం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ జ్యోతి, శివకాంత్, రాజేష్ తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా 8వ హనుమాన్ వార్షికోత్సవం

**ఖానాపూరం, ఫిబ్రవరి 13 :** ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన 8వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ విగ్రహ దాత కొంతం శ్రీనివాస్ రెడ్డి - అరుణ దంపతులను అభినందించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ ఛైర్మెన్ రామస్వామి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సయ్య, మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు , మాజీ జెడ్పిటిసి, స్వప్న, శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్లు,ఎంపిటిసి లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరం పై దాడి భీమారం ఎస్సై శ్వేత



**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -13 ( న్యూస్ 9):**మంచిర్యాల జిల్లా భీమారం గ్రామ శివారు లో ఆర్కేపల్లి దారి లో గుడుంబా కాస్తున్నట్టు సమాచారం వుండగా గురువారం ఉదయం ఎక్సైస్ అధికారులతో కలిసి దాడి చేయడం జరపగా అక్కడ రెండు లీటర్ల గుడుంబా , సుమారు 70లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి సంబంధించిన ముడి సరుకు లభించినట్లు బీమరం ఎస్ ఐ శ్వేత తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుల్ సతిరెడ్డి,అశోక్, నిహల్, రాజకుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# గైర్హాజరైన సిబ్బందికి మరోసారి శిక్షణ: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13 :**ఈ నెల 27న జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల పట్ల ఎన్నికల సిబ్బందికి శిక్షణ,అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణాకార్యక్రమాలకు హాజరు కాని సిబ్బందికి మరొఅవకాశం కల్పిస్తూ శిక్షణా తరగతులు నిర్వహిస్తామని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి విడత సిబ్బంది కి శిక్షణా తరగతులు పూర్తీ అయ్యాయని అన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# మోడీ, కేంద్ర మంత్రి బండి చిత్రపటాలకు బిజెపి నాయకుల పాలాభిషేకం

**గంగాధర, ఫిబ్రవరి 13 :**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఉప్పర మల్యాల గ్రామ ప్రజల చీరకాల వాంచ అయిన కురిక్యాల నుండి బావుపేట ఆసిఫ్ నగర్ ఉన్న సింగిల్ లైన్ రోడ్డు నీవు ఉన్న సమస్యలను గుర్తించి దీని డబుల్ లైన్ రోడ్డు మంజూర. చేసి 15 గ్రామల ప్రజల యొక్క సమస్యను గుర్తించి డబుల్ లైన్ రోడ్డు వేస్తున్నందుకు గాను ఈరోజు ఉప్పర మల్యాల గ్రామంలో బిజెపి గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావన్ కుమార్ జిల్లా కోశాధికారి వైద రామానుజన్ ముఖ్యఅతులు హాజరై మాట్లాడుతూ కురుక్యాల నుండి బావు పేట వరకు దాదాపు 25 కోట్ల నిధులు మంజూరు చేయించి డబుల్ లైన్ రోడ్డును వేయిస్తూ. 15 గ్రామాల ప్రజల యొక్క సమస్యను తీరుస్తున్న మా గ్రామాల అభివృద్ధి ప్రదాత కేంద్ర మంత్రివర్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ అందచేత

**నర్సంపేట,ఫిబ్రవరి 13 :** తమ తండ్రి చెన్నారావుపేట వాస్తవ్యులు గాదెగోని సదయ్య గౌడ్ జ్ఞాపకార్థం జెడ్పిహెచ్ఎస్ బాలుర నర్సంపేట పాఠశాలకు, వారి కుమారుడు గాదెగొని రాజు గౌడ్ సంధ్య మరియు మనువలు వైభవ్ శ్రీనివాస్ గౌడ్- వైష్ణవ్ శ్రీరామ్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎం కొర్ర సారయ్యకి 25000 విలువగల వాటర్ కూలర్ ని అందజేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆదిత్యుని సన్నిధిలో నందమూరి రామకృష్ణ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో శాసనసభ్యులు గొండు శంకర్ ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రత్యేకతను ఆలయ విశిష్టతను తెలిపారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ సూర్యనారాయణ స్వామి ప్రత్యక్షంగా ప్రత్యేక పూజలు అందుకోవడంలో ఏకైక దేవాలయంగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయమని, ఈ దేవాలయానికి ఏడాది పొడుగునా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని, అందులో భాగంగా మాఘ పౌర్ణమి పూజలు విశేషంగా జరుగుతాయని అన్నారు. అనంతరం అనివెట్టి మండపంలో వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ టికెట్ అమ్ముకున్నారు



**హైదరాబాద్:** ఉపాధ్యాయ సంఘానికి ప్రాతినిధ్యం వహించని, ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర తెలియని వ్యక్తికి ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిక్కెట్‌ను ఓ ఉపాధ్యాయ సంఘం అమ్ముకుందని ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ఆరోపించారు. సంఘంతో సంబంధం లేని వ్యక్తిని అధికారిక అభ్యర్థిగా ఎలా నిలబెడతారని ఆయన ప్రశ్నించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని, తనను కాదని ఆ సంఘం ఉద్యమాలతో సంబంధం లేని వ్యక్తికి టికెట్ ఇచ్చిందన్నారు. 30 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయుడిగా చదువు చెప్పడంతో పాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘం నాయకుడిగా ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలపైన పోరాటం చేశానన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో లేవనెత్తానని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్‌లను గెలిపిస్తే మన ఉనికికికే ప్రమాదమని, ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలి ఆయన విజ్ఞప్తి చేశారు.

## మందాకృష్ణమాదిగ అంతమాట అనేశారేంటో.. ఆయన ఏమన్నారో తెలిస్తే



**హైదరాబాద్:** రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గమే మాలలతో తట్టుకోలేకపోయిందని, వర్గీకరణ గ్రూపు-3లో ఉన్న మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్ వర్గీకరణ సరైందని, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చెప్పారన్నారు. జాతీయ మహార్ నేతకాని ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేదిక నాయకులు నారాయణ దుర్గే మహార్ అధ్యక్షతన బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహార్, నేతకానిలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి రిజర్వేషన్ కేటాయించాలనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ము ఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందా కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మహార్, నేతకాని కులాలకు అన్యాయం జరగకుండా చూస్తానన్నారు.

దళితుల జీవితాలను బాగు చేసిన అం బేద్కర్ మహార్ జాతికి చెందిన వారేనన్నారు. దళితులలో 59 కులాలకు దక్కాల్సిన వాటాను ఒక్క మాల కులమే ఇప్పటి వరకు అనుభవించిందని ఆరోపించారు. సర్టిఫికెట్‌ల కోసం మహార్, నేత కానిలు తమ అస్థిత్వం కోల్పోవద్దని, తహసీల్దార్‌ల ద్వారా కుల సర్టిఫికెట్ సాధించుకోవాలని సూచించారు.

## బాబోయ్ దొంగలు.. వరుస చోరీలతో భయం భయం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో భారీ చోరీ జరిగింది. దుబాయ్‌లో జరుగుతున్న వివాహంలో పాల్గొనడానికి బంగారం వ్యాపారి కేడియా వెళ్లాడు. ఆయన ఇంటికి వచ్చి చూసుకున్న తర్వాత తాళం పగలగొట్టి ఉన్నట్లు గుర్తించాడు. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడటంతో దొంగతనం జరిగినట్లు తెలుసుకున్నాడు. డబ్బులు, బంగారం ఆభరణాలను చోరీ చేసి తీసుకెళ్లినట్లు గుర్తించాడు. బంగారం వ్యాపారి కేడియా ఇంట్లో రెండు కోట్ల రూపాయల నగలతో పాటు రూ. 50 లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. వ్యాపారి ఇంట్లో భారీ చోరీ కలకలం సృష్టిస్తోంది. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఇంటి మొత్తాన్ని పరిశీలించారు. ఎంత సొమ్ము చోరీకి గురైందనే వివరాలను నమోదు చేసుకున్నారు. దొంగల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో వచ్చి తనిఖీలు నిర్వహించారు. దర్యాప్తులో భాగంగా వ్యాపారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను హిమాయత్ నగర్ పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు




**హైదరాబాద్:** చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి షాకింగ్ ఫలితాలు ?

**ఢిల్లీ :** దేశంలో బీజేపీ నాయకత్వంలో మూడవసారి ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం పాలనకు ఎనిమిది నెలలు నిండాయి. ఇదే సమయంలో పలు రాష్ట్రాల ఎన్నికలు జరిగితే అందులో మెజారిటీ స్టేట్స్ బీజేపీ గెలుచుకుంది. తాజాగా ఢిల్లీ విజయంతో బీజేపీ గెలుపు గుర్రం హద్దులు లేని వేగంతో ప్రయాణిస్తోంది. రానున్న బీహార్ కానీ యూపీ పశ్చిమ బెంగాల్ కానీ ఇదే తీరున చరిత్ర సృష్టించాలని బీజేపీ ఉవ్విళ్ళూరుతోంది. ఈ నేపథ్యంలో ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ నిర్వహించిన పోల్ చూస్తే బీజీపీకే షాక్ తినేలా ఫలితాలు వచ్చాయి. ఏ మెజారిటీ అయితే లేకుండా టీడీపీ జేడీయూ అన్న రెండు ఊతకర్రల మీద అధారపడి బీజేపీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని నడుపుతోందో ఆ బీజెపీకి కరవు తీరా పూర్తి మెజారిటీని ఇపుడు ఇచ్చేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సర్వే నివేదిక చెబుతోంది. ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగితే కనుక బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేకు 300 పై చిలుకు ఎంపీ సీట్లు దక్కుతాయని ఇండియా టుడే సీ ఓటర్ మూడ్ ఆఫ్ ద



నేషన్ పోల్ తెలియచేస్తోంది. బీజేపీకి సొంతంగా 281 సీట్లు లభిస్తాయని చెప్పింది. అంటే 2024 ఎన్నికల్లో 240 దగ్గర ఆగిపోయిన బీజేపీ మరో 41 సీట్లను కేవలం ఈ ఎనిమిది నెలలలో పెంచుకుంది అన్న మాట. అదే ఎన్డీయే మిత్రులతో కలిస్తే 343 సీట్లు దక్కుతాయి. ప్రస్తుతం ఎండీయేకు లోక్ సభలో 293 సీట్లు మాత్రమే ఉన్నాయి. అంటే మరో యాభై సీట్లు అదనంగా వస్తాయని ఈ పోల్ సర్వే తేల్చింది. అంతే కాకుండా ఎండీయే ఓటు షేర్ 2024 కంటే మరో మూడు సాతం పెరిగి 47 శాతంగా వస్తుందని పేర్కొంది. ఇండియా కూటమికి ఒక శాతం ఓటు షేర్ తగ్గి సీట్లు కూడా 2024లో వచ్చిన 232 సీట్ల నుంచి 188కి పడిపోతుందని సర్వే వెల్లడించింది. కాంగ్రెస్ కి 2024లో 99 సీట్లు సొంతంగా వచ్చాయి. అవి కూడా ఏకంగా 78కి పడిపోతాయని చెప్పింది. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 మధ్యలో జరిపిన ఈ పోల్ సర్వేలో దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీలకు చెందిన ఓటర్లు 1, 23, 123 మంది పాల్గొని తన అభిప్రాయాలను ఈ విధంగా వెల్లడించారు. దేశంలో కమలం హవా నానాటికీ పెరుగుతోందని ఇండియా కూటమి సహా కాంగ్రెస్ గాలి తగ్గుతోందని ఈ లేటెస్ట్ పోల్ సర్వే వ్యక్తం చేయడంతో రాజకీయంగా ఇది చర్చకు తావిస్తోంది. బీజేపీకి మూడు చాన్సులే కాదు మరిన్ని చాన్సులు దేశ ప్రజలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సర్వే చెబుతూంటే జమిలి ఎన్నికలకు కమల నాథులు సిద్ధం కాకుండా ఉంటారా అన్నదే చర్చగా ఉంది.

# నారా లోకేష్ తీర్థయాత్ర



**ఉత్తరప్రదేశ్ :** మహా కుంభ మేళా 2025 వైభవంగా కొనసాగుతోంది. ప్రయా గ్‌రాజ్‌లో పండగ వాతావరణం నెలకొంది. దేశం నలుమూలల నుంచీ వస్తోన్న కోట్లాది మంది భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గ్‌రాజ్ వద్ద గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తోన్నారు. తమ మొక్కులు చెల్లించు కుంటోన్నారు. ఘాట్లన్నీ జనసంద్రం అవుతున్నాయి. కిందటి నెల 13వ తేదీన మహా కుంభమేళా ఆరంభమైన విషయం తెలిసిందే. 45 రోజుల పాటు అంటే ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగబోతోంది అతిపెద్ద ఆధ్యాత్మికోత్సవం. దేశ విదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. త్రివేణి సంగమం ఘాట్లన్నీ కూడా పోటెత్తాయి. మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నాడు ఏకంగా రెండు కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించడం అంటే మాటలు కాదు. సాయంత్రం 6 గంటల వరకు 1.90 కోట్ల మంది భక్తులు స్నానాలను ఆచరించనట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. రాత్రి వరకూ మరో 10 లక్షల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ అంటే మంగళవారం వరకు 48 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ప్రయాగ్‌రాజ్, త్రివేణి సంగమం ఘాట్లన్నింటినీ నో వెహికల్ జోన్‌గా ప్రకటిం చింది ప్రభుత్వం. ఘాట్లకు వెళ్లే మార్గాలన్నింట్లో వాహనాల రాకపోకలను నిషేధించింది. కాగా- ఈ ఆధ్యాత్మిక మహో త్సవంలో భాగస్వామ్యులు కానున్నారు ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి. ఈ నెల 17వ తేదీన ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరి వెళ్లనున్నారు నారా లోకేష్ దంపతులు. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించనున్నారు. అనంతరం వారాణశీకి బయలుదేరి వెళ్లనున్నారు. కాశీ క్షేత్రపాలకుడైన మహా కాలభైరవేశ్వరుడి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తరువాత కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకుంటారు. విశ్వనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. వారణాశి ఘాట్‌లను సందర్శించి, గంగా హారతిలో పాల్గొనే అవకాశం ఉంది. కాగా- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఆలయ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆయన ఆలయ దర్శనానికి శ్రీకారం చుట్టారు. కేరళలోని అగస్త్యేశ్వర సందర్శించారు.

# చికెన్ ప్రియులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్‌బర్డ్ ఫ్లూ భయాల వేళ..!

**గోదావరి జిల్లా:** ఏపీలో ఇప్పుడు చికెన్ పేరు చెబితేనే జనం భయపడుతున్నారు. గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ సోకి లక్షలాది కోళ్లు చనిపోతున్న నేపథ్యంలో చికెన్ తినాలంటే ఆలోచిస్తున్నారు. అంతే కాదు కోళ్లను నమ్ముకున్న రైతులు, వాటిని మార్కెట్ చేసే వ్యాపారులు, వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు.. ఇలా అందరినీ బెంబేలెత్తిస్తోంది బర్డ్ ఫ్లూ. ఇలాంటి తరుణంలో తాజాగా గోదావరి జిల్లాల్లో కోళ్లు ఎక్కువగా చనిపోయిన హేచరీల నుంచి శాంపిల్స్ సేకరించిన అధికారులు ల్యాబ్స్ కు పంపారు. వీటి ఫలితాల ఆధారంగా మంత్రి అచ్చెన్నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కోళ్లకు భారీగా బర్డ్ ఫ్లూ సోకిందన్న వార్తల నేపథ్యంలో తాజాగా అధికారులతో సీఎం చంద్రబాబుతో కలిసి పరిస్థితిని సమీక్షించిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు.. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పేశారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా తగ్గుముఖం పట్టినట్లు ఆయన తెలిపారు. గోదావరి జిల్లాల్లో భారీగా కోళ్లు చనిపోయినప్పటికీ ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి



చెందకుండా ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 10 కోట్లకు పైగా కోళ్లు ఉంటే అందులో 5.42 లక్షల కోట్లు మాత్రమే చనిపోయినట్లు వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అయితే సోషల్ మీడియాలో మాత్రం 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఈ సమాచారం కరెక్ట్ కాదని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల శాంపిల్స్ సేకరించి ల్యాబ్స్ కు పంపడంతో పాటు మిగతా కోళ్లకు వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పూర్తిగా పడిపోయిన చికెన్ అమ్మకాలు తిరిగి పుంజుకునే అవకాశం ఉంది. మరోవైపు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు సైతం బర్డ్ ఫ్లూ భయాలు లేకుండా మిగతా ప్రాంతాల వారు హాయిగా చికెన్ తినొచ్చని ప్రకటించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరుతో పాటు తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని భోపాల్ ల్యాబ్ నిర్ధారించిందన్నారు. కాబట్టి ఇక్కడ రెడ్ జోన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ జోన్లలో మినహా మిగిలిన ప్రాంతాల్లో ఉన్న వారు ఉడకబెట్టిన గుడ్లు, మాంసం తీసుకోవచ్చని, ఎలాంటి ఆందోళనలు అవసరం లేదని ప్రకటించారు. బర్డ్ ఫ్లూ ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా హేచరీల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

# రెండు వారాలు చక్కెర తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!

**హైదరాబాద్:** చక్కెర మన జీవితంలో ఒక భాగమైంది. దీనిని తీసుకోవడం అనేది మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా స్వీట్స్ అంటే ఇష్టం ఉండని వారు ఉండరు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. సంతోషంగా ఉల్లాసంగా ఉండటానికి సహాయ పడుతుంది. కానీ చక్కెరను ఎక్కువగా తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. దంతాలు పుచ్చిపోవడం, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. గుండె జబ్బులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కనుక దీనిని వీలైనంతవరకు తక్కువ మోతాదులో తీసుకోవడం ఉత్తమం. చక్కెరను పూర్తిగా రెండు వారాల పాటు తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. చక్కెర తీసుకోవడం నిలిపివేస్తే: చక్కెరను నిలిపివేసినప్పుడు, మీ శరీరం ప్రతిస్పందించడం ప్రారంభిస్తుంది. మీరు అలసట, తలనొప్పి లేదా చిరాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. చక్కెర కోసం



మీ శరీరం ఆరాటపడుతుంది. ఈ లక్షణాలు సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతాయి. మొదటివారంలో చక్కెరను తొలగించడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మీరు బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరను తగ్గించడం వల్ల మీరు కేలరీలను తగ్గించుకోవచ్చు. మీ చర్మం మెరుగుపడుతుంది. చక్కెర వాపును కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. "అసిడిటీతో అల్లాడిపోతున్నారా.. ఇదిగో సత్వరం తగ్గించే హోం రెమెడీస్!" రెండు వారాల తరువాత: చక్కెర కోసం కోరికలు తగ్గుతాయి. ఇది చక్కెరను నివారించడం సులభం అవుతుంది. మానసిక స్థితిలో మెరుగుదల కన్పిస్తుంది. చక్కెర మానసిక కల్లోలం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర పేగులో చెడు బ్యాక్టీరియాను పెంచుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు 'బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!" చక్కెరను తగ్గించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# సదరం సర్టిఫికెట్ల పాత్రదారులు.. సూత్ర దారులపై... చర్యలు తీసుకోవాలి

-సదరం సర్టిఫికెట్ల అవకతవకల్లో ఔట్ సోర్సింగ్,పిర్వోల చేతి వాటం
-కంచే చేను మేస్తే "కాచుకు కుచుండట" ఇంకేన్నాళ్ళు
-సదరం సర్టిఫికెట్ల అవకతవకల పై సిబిసిఐడికి ఫిర్యాదు చేస్తాం
-ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్



**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** సదరం సర్టిఫికెట్ల అవకతవకలపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని మేము చేసే పనులకు మాత్రం ఏ లెక్క లేదు.. అన్న చందంగా జిల్లా రూరల్ డెవలప్మెంట్ అథారిటీ (డిఆ ర్డీఏ) అధికారులు సంబంధిత సూపిరింటెండెంట్ వ్యవహరిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ సదరం సర్టిఫికేట్లలో లక్షల రూపాయల కుంభకోణంపై సిబిసిఐడి విచారణ జరిపించాలని తాము మొదటి నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారు లందరూ లక్షల రూపాయలను పప్పుబెల్లంలా పంచు కున్నారని, కంచే చేను మేసిందని, ప్రశ్నించారు. పాత్రధారులు, సూత్రధారులు అందరూ ఆ శాఖలోనే ఉన్నారని ఆరోపించారు. ఒక డిపార్ట్మెంట్ వారు తప్పు చేస్తే వేరే డిపార్ట్మెంట్ అధి కారితో పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి స్తారని, కానీ దానికి విరుద్ధంగా ఈ విచారణ జరిగింద న్నారు. నిబంధనల ప్రకారం సదరం క్యాంపు 200 మందికి మాత్రమే స్లాట్ బుకింగ్ విధానం ఉంటుందని, కానీ దానికి భిన్నంగా హుజురాబాద్ లో సదరం క్యాంపు ఆకస్మికంగా నిర్వహించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు నేతృ త్వంలో జరిగిన విచారణ కమిటీ గత యేడాది జనవరి 2021 నుంచి 2022 ఫిబ్రవరి వరకు విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక సమర్పించిందని, కానీ హుజురాబా ద్లో జరిగిన సదరం సర్టిఫికెట్లపై విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేట్లు లక్షల రూపాయలు వసూలు చేశారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులను బయటకు లాగాలన్నారు. ఇకనైనా సంబంధిత అధికా రులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

# భారతదేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది

- మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు...
- స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం...

**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని , దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వావ లంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీం నగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థుల కు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.




మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ పెట్టుబడి , ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయా ణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృ ద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మనిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభాధ్యక్షులు , రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారతదేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరించాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

## మహాకవి సమతా మూర్తి శ్రీ సంత్ గురు రవి దాస్ మహారాజ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలి

-తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస రావణ్



**కరీంనగర్, ఫిబ్రవరి 13** :శ్రీ సంత్ గురు రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తదనంతరం మాట్లాడుతూ 14 వ శతాబ్దం మాఘ మాస పూర్ణిమ నాడు సంత్ శిరోమణి రవిదాస్ జన్మించారని,సమాజంలో సమానత్వం కోసం,అంటరానితనం నిర్మూలన కోసం,సమాజంలోని మనుషులంతా ఒక్కటే అని నమ్మిన వ్యక్తి,శ్రీ సంత్ గురు రవిదాస్ మహారాజ్ గారని తన రచనల ద్వారా కుల బానిసత్వాన్ని,మానసిక బానిసత్వాన్ని,శారీరక బానిసత్వాన్ని వ్యతిరేకించి,మనిషి స్వతంత్రుడై జీవించాలని కోరుకున్న మొదటి వ్యక్తి అని తన భక్తి గీతాలు ద్వారా సామాజిక అభ్యుదయ ఉద్యమాన్ని నడిపించి, మనుషులందరినీ చైతన్య పరచినటువంటి మహానుభావుడు శ్రీ సంత్ గురు రవిదాస్ మహారాజ్ గారని ప్రపంచ ఆది గురువుగా అన్ని వర్గాల ప్రజల సమానత్వం,అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన రవిదాస్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించనున్న కార్తీక పిల్లల హాస్పిటల్



డాక్టర్ నీరుమల్ల అరవింద్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన ఆర్యవైశ్య ప్రతినిధులు

**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** కరీంనగర్ పట్టణం లోని కార్తిక పిల్లల హాస్పిటల్ డాక్టర్ నీరుమల్ల అరవింద్ తండ్రి లేని , నిరుపేద వైశ్య పిల్లలకు 12 సంవత్సరాల వరకు ఉచితంగా ఓపి కన్సల్టేషన్ , పరిమితమైన మందులు ఉచితంగా అందించనున్నారు. సహృదయంతో నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు కోసం వైద్యులు అరవింద్ ముందుకు రావడం గొప్ప విషయం, సంతోషకరమని ఆర్యవైశ్య నేతలు అన్నారు. ఈ మేరకు వైద్యులు అరవింద్ ను కృతజ్ఞతలు తెలియజేశారు .. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్ , ఆర్సి పాత రాధా కిషన్ ,వేణుగోపాల్ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి , పట్టణ ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఉన్నారు.

# దత్తత ఉత్తర్వులు



**కరీంనగర్, ఫిబ్రవరి 13:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్లో దత్తత ఉత్తర్వులు అందజేశారు. శిశు గృహ నుండి ఐదుగురు మగ శిశువులను, నలుగురు ఆడ శిశువులను వరంగల్, సిద్దిపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, నల్గొండ జిల్లాలకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. వీరందరికీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కర్ర సబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్, రమాదేవి పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయసవాధికార సంస్థ కార్యదర్శి



**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ సందర్శించి అనాధ వృద్ధులతో ముచ్చటించారు, వారి ఈ యొక్క ఆరోగ్య స్థితిగతులను మరియు నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకి పండ్ల పంపిణీ చేశారు. ఎప్పుడైనా ఎటువంటి న్యాయసహాయానికైనా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థని సంప్రదించవలసిందిగా నిర్వాహకులని కోరారు.

# బీసీ రిజర్వేషన్ల పట్ల, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

-బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు





**హైదరాబాద్, ఫిబ్రవరి 13** : ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల గణనను బీసీ సంఘాల ఒత్తిడి మేరకు మరో దఫా చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు. గురువారం వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... తొలి సర్వేలో పాల్గొనని వారు ఈనెల 16 నుంచి 28 దాకా సర్వేలో పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ బీసీ సంఘాలు కూడా కృషిచేసి కుల గణన నూటికి నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని.. కుల గణన పట్ల గొంతు చించుకుంటున్న కేటీఆర్ హరీష్ రావు మరియు కెసిఆర్ లు కూడా కులగణలో పాల్గొని నమోదు చేసుకుని వాళ్ల పార్టీ కార్యకర్తలు ఎవరైనా వీరిలాగే తొలి సర్వేలో పాల్గొనకుండా తప్పించుకున్న వారిని కూడా సర్వేలో పాల్గొనేలా చూడాలని వారు హితవు పలికారు ఈనెల 28వ తేదీ సర్వే పూర్తికాగానే రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదం పొందేలా చేయాలని ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపించాలని, అఖిలపక్షంతో కూడిన బృందాన్ని కేంద్ర ప్రభుత్వ వద్దకు తీసుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించేలా తగుకార్యాచరణ రూపొందించాలని రాష్ట్రంలోని బిజెపి మంత్రులు ఎంపీలు బీసీ రిజర్వేషన్లు మరియు దేశవ్యాప్త కులగణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు న్యాయమైన వాటా అని రంగాల్లో లభించే విధంగా చిత్తశుద్ధితో కృషి చేయాలని లేనిచో బిజెపికి పుట్టగతులు ఉండవని వారు హెచ్చరించారు తమిళనాడు తరహాలో 70% రిజర్వేషన్ ను తెలంగాణలో కూడా అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విధులకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఆర్ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ






**కరీంనగర్, ఫిబ్రవరి 13** : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్ని కల విధుల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. అందువల్ల ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కర దీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా చదవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నత అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పార్టీ గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దేవి శ్రీనివాస్, టీ.సంపత్, ఆర్.రవీందర్, పరశురాం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ పాయింట్ లో తనిఖీలు



**కరీంనగర్/మానకొండూర్, ఫిబ్రవరి 13 :** మానకొండూరు మండలం ఊటూరులోని ఇసుక రిచ్ పాయింట్ వద్ద రవాణా, రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు గురువారం తనిఖీలు చేశారు. రీచ్ రికార్డులను పరిశీలించారు. ఇసుక యార్డుకు వాహనాలు వెళ్లే దారిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అనుమతి కంటే ఎక్కువ లోడును తరలిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, ఎంవిఐ రవి కుమార్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, సఖి సేవలపై అవగాహన కల్పించాలి - కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సఖి కేంద్రం, మహిళా సాధికారత విభాగం సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సఖి కేంద్రం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సఖి సేవలను గురించి అందరికీ తెలిసేలా ప్రజలు సందర్శించే స్థలాలలో, కలెక్టరేట్ ప్రాంగణంలో బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. వయోవృద్ధుల సమస్యలపై ఆర్డీవో కార్యాలయానికి, ప్రజావాణికి వస్తున్న వారికి అవసరమైన సహాయం, కౌన్సిలింగ్ అందించాలని ఆదేశించారు. సఖి కేంద్రానికి వచ్చే బాధిత మహిళలకు ఏదైనా సహాయం కావాలంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన ఐసిసి కమిటీల గురించి తెలిసే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసులు కూడా ఈ కౌన్సిలింగ్లో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి కొంతమంది మత్తు పదార్థాలకు అలవాటు పడడం బాధాకరమని అన్నారు. విద్యాశాఖ, పోలీసులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.


# తూప్రాన్ లో కేబుల్ దొంగతనం



**తూప్రాన్, ఫిబ్రవరి13,** తూప్రాన్ మండల పరిధిలోని రైతుల పొలాల నుండి కేబుల్ దొంగతనాలు తరచు జరుగుతున్నాయి. వివరాలకు వెళ్తే బుధవారం రాత్రి కిస్టాపురం రోడ్డు జి చంద్రశేఖర్ కోళ్ల ఫారం మోటార్ బోర్ దగ్గర నుంచి కేబుల్ దొంగతనం జరిగింది. దీనికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తరచూ ఇదే తరహాలో రైతుల పొలాల నుంచి జరుగుతున్న కేబుల్ దొంగతనమేగా చూసుకుంటామని చెబుతున్నారు. గత ఏడాది ఇదే తరహాలో దొంగతనం జరిగితే చెట్ల తిమ్మాయిపల్లి కి చెందిన దొంగను పోలీసులకు అప్పగించిన వదిలేసిన ఘటన తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మళ్లీ తరచూ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అప్పుల వేధింపుల వల్లే నా భర్త ఆత్మహత్య





**మెదక్ ఫిబ్రవరి 13 :** మెదక్ పట్టణ ప్రముఖ కిరాణ వ్యాపారి సాయి దీప్ రమేష్ ఆత్మహత్య కు అప్పుల వేధింపులే కారణం అంటూఆయన భార్య గాయత్రి మెదక్ పట్టణ పోలీసు స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేసింది. మెదక్ పట్టణంలోని ప్రముఖ సూపర్ మార్కెట్ యజమాని మల్లికార్జున రమేష్ ఈ నెల 11న ఇంటి వద్ద పై గల పెంట్ హౌస్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. రమేష్ ఆత్మహత్య కు అప్పులు ఇచ్చిన వారి వేధింపులే ప్రధాన కారణమంటూ భార్య ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. తన భర్త రమేష్ ఈ నెల 11న ఉదయం 7: 30 గంటలకు ఇంట్లో నుంచి బయలుదేరి షాప్ కు వెళ్ళాడని, అక్కడ అప్పులు ఇచ్చిన వాళ్ళు వచ్చి ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వమని బెదిరించారని తెలిపారు. అప్పు ఇస్తావాచస్తావానీ అంతు చూస్తామని బెదిరించారని తెలిపారు. అందుకు మనస్థాపం చెందిన తన భర్త ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.షాప్ నిర్మాణం కోసం దాదాపు 30 మంది నుంచి రూ. 30 కోట్ల వరకు అప్పు తీసుకున్నట్లు చెప్పారు. అప్పుల కోసం వేధించిన వారు షాప్ కు వచ్చిన వారి వివరాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్టు గాయత్రి తెలిపారు. సాయి దీప్ రమేష్ అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నట్టు ఇప్పటి వరకు ప్రచారం జరిగింది కానీ భార్య ఫిర్యాదులో అప్పుల వాళ్ళ బెదిరింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్టు వెలుగులోకి వచ్చింది. రమేష్ ను బెదిరించింది ఎవరు, ఎంత మంది అప్పులు ఇచ్చిన వాళ్ళు ఉన్నారు అనేది విచారణలో తేలే అవకాశం ఉంది.

# ఇసుక డంపుల సీజ్...



**పాపన్నపేట, ఫిబ్రవరి,13,**
పాపన్నపేట మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను గురువారం సీజ్ చేసినట్లు పాపన్నపేట ఏఎస్సై సంగన్న వెల్లడించారు. ఇందులో సుమారు 14 ట్రాక్టర్ల ఇసుక ఉంటుందని ఆయన వెల్లడించారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం..47.33 లక్షలు...





**పాపన్నపేట, ఫిబ్రవరి,13,**
ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ హుండీ ఆదాయం. 47 లక్షల 33, వేల 787 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు . దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అంజలి దేవి ఆధ్వర్యంలో ఈ లెక్కింపు జరిగింది. గురువారం నిర్వహించిన ఈ లెక్కింపులో వెండి బంగారం మినహా 52 రోజులకు గాను 47 లక్షల 33 వేల 787 రూపాయలి వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,సేవా సమితి సభ్యులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టర్ కార్యాలయంలో మహాశివరాత్రి పండుగ ఏడుపాయల జాతర వాలు పోస్టర్ కర పత్రాలు ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ పిబ్రవరి 13** గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ కార్యాలయంలో మహాశివరాత్రి ఏడుపాయల జాతర ఉత్సవాల మరియు పార్కింగ్ ఏర్పాట్లపై మీటింగ్ ఏర్పాటుచేసి అన్ని శాఖల ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. మీటింగ్ అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా జాతర వాల్ పోస్టర్ మరియు కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నగేష్ మెదక్ ఆర్డిఓరమదేవి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్,ఏడుపాయల దేవస్థానం ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది.

## ఆర్టీవో కార్యాలయంలో వాహనదారులకు కనీస వసతులు కల్పించండి మెదక్ పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షుడు మామిళ్ళ ఆంజనేయులు



**మెదక్ ఫిబ్రవరి 13**
మెదక్ పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో వాహనదారులకు కనీస వసతులు లేకుండా త్రాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం ప్రభుత్వానికి వాహనాల రిజిస్ట్రేషన్ ల కోసం డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం వేల రూపాయలు ప్రభుత్వం టాక్స్ ల రూపంలో రూపంలో చెల్లిస్తే రోజుకు లక్షల రూపాయలు చెల్లిస్తున్న వాహనదారులకు కనీస వసతులు కల్పించకుండా ఎండలొ కూర్చోబెట్టడం వాహనదారులకు కనీస మర్యాద లేకుండా 100 మీటర్ల దూరం తరిమికొట్టడం తీవ్రమైన ఎండలు మండిపోతున్నందున తక్షణమే ఆర్టీవో వాహనదారులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఇట్టి విషయాన్ని త్వరలోనే జిల్లా కలెక్టర్ కి బి ఆర్ ఎస్ పార్టీ తరపున ఫిర్యాదు చేస్తాం అని ఆయన తెలిపారు

# విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగ ఆవిష్కరణ



**తూప్రాన్, ఫిబ్రవరి13,** .తూప్రాన్ పట్టణానికి చెందిన యువ సిద్ధాంతి సోమయాజుల సాయిరాంశర్మ గడించిన రాబోయే విశ్వాస నామ సంవత్సర పంచాంగాన్ని నాచారం గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీపార్నంది విశ్వనాథ శర్మ గురువారం రోజు సంప్రదాయ బద్ధంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా సేవాసమితి వ్యవస్థాపకులు దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు సిబ్బంది వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు





**మెదక్ ఫిబ్రవరి 13** గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం కాంగ్రెస్ సేవాదల్ మండల్ అధ్యక్షులు పూజారి రాఖేష్ కుమార్



**ఇబ్రహీంపట్నం** :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గున్ గల్ గ్రామంలో పూజారి నాగరాజు గారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న గున్ గల్ కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పేదల పెన్నిధి,అన్న అంటే చాలు నేనున్నా అని పేద ప్రజల మంచి కోసం పరితపించే గౌరవ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి గారు వెంటనే స్పందించి లి బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించడం జరిగింది లిరూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంర్ ఎఫ్ - ఎల్ ఓ సీ మంజూరి పత్రాలను ఇ రోజు పూజారి నాగరాజు గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదల్ మండల్ అధ్యక్షులు పూజారి రాకేశ్ కుమార్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టం మహేష్, గున్ గల్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మన్నె రాజు, గున్ గల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంతంగి సురేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్కి అశోక్ గార్లు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ లో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### బాలాపూర్ మండల అధ్యక్షులు జటావత్ రెడ్యా నాయక్



**మహేశ్వరం :** బాలాపూర్ మండలం లెనిన్ నగర్ లో జరిగే సేవలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య బాలాపూర్ మండల గిరిజన సంఘాల జేఏసీ నాయకులు జటావత్ రెడ్యా నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ... మండలంలో గల అన్ని గిరిజన ప్రాంతాలలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పురస్కరించుకొని కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్ని గిరిజన ప్రాంతాల్లో బస్తీలలో,కాలనీలలో జరిగే జయంతి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా పెద్దలు హాజరవుతారని సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి చారిత్రక సందేశాన్ని తెలియజేస్తారని భోగ్ బండారో కార్యక్రమాలు నిర్వహిస్తారు కావున ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు...

## కూన శ్రీశైలం గౌడ్ని కలిసిన కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు నూతన కమిషనర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి.. విధి నిర్వహణలో ప్రజలకు మరియు కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు..ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు..

# గిరిజన ఆరాధ్యదైవం సేవాలాల్ సేవకుడినే: కేఎల్ఆర్

### 15న శ్రీ సంత్ సేవాలాల్ జయంతికి ఆహ్వానించిన నేతలు



**మహేశ్వరం :** శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గిరిజన నాయకులు ఆహ్వానించారు.తుక్కుగూడ కార్యాలయ ంలో కలిసి ఈనెల 15న మహేశ్వరం, బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లలో జరిగే సేవాలాల్ కార్యక్రమానికి రావాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు కోరారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరిగే గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతిలో సేవకుడిగా పాల్గొంటానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరలో మార్కెట్లోకి కొత్త 50 రూపాయల నోటు!

**హైదరాబాద్ :**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన విడుదల చేసింది ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, సంతకముతో కూడిన కొత్త ?50 నోటు త్వరలోనే విడుదల చేయనున్నట్లు



ఆర్బీఐ బుధవారం సాయంత్రం వెల్లడించింది, ఇటీవలనే సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.
గతేడాది డిసెంబర్ లోనే ఆయన గవర్నర్ బాధ్యతల ను చేపట్టారు.ఈ క్రమంలో మహాత్మా గాంధీ సిరీస్ లో కొత్త రూ.50 నోటును మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ప్రకటించింది ఆర్బీఐ. ఇప్పుడున్న నోట్లపై మాజీ గవర్నర్ సంతకం ముద్రించి ఉంది. కొత్త నోట్లపై ప్రస్తుతం గవర్నర్ సంతకంతో వీటిని విడుదల చేసేందుకు సిద్ధమైంది. కొత్తగా ప్రింట్ చేయనున్న రూ. 50 నోటు మహాత్మా గాంధీ సిరీస్ లో భాగంగానే డిజైన్ ఉండనుంది అని ఆర్బీఐ తన ప్రకటనలో తెలిపింది.
అదే విధంగా పాత నోట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. కొత్త నోట్లు రానున్న వేళ పాత 50 రూపాయల నోటును వెనక్కి తీసుకుం టారా? అనే విషయంపైనా స్పష్టత ఇచ్చింది. పాత నోట్ల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త నోట్లు విడుదల చేసినప్పటికీ ప్రస్తుతం ఉన్న నోట్లు కూడా మార్కెట్లో చెలామణీలోనే ఉంటాయని ఆర్బీఐ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే పుకార్ల కు చెక్ పెట్టేలా ఆర్బీఐ పూర్తి క్లారిటీ ఇచ్చింది.కొత్త నోటు ఎలా ఉంటుందం టే..?ఆర్బీఐ అందించిన సమాచారం ప్రకారం కొత్త యాబై రూపాయల నోటు మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లోనే విడుదల చేయనున్నారు. దీనిని ఫ్లోర్ సెంట్ నీలం రంగులో డిజైన్ చేయను న్నట్టు తెలుస్తోంది. నోటు వెనుక భాగంలో రథం తోఉన్న హంపి చిత్రంతో దేశ సాంస్కఈతిక వారసత్వా న్ని ప్రతిబింబించేలా ఉంటుంది. ఈ నోటు పరిమాణం 66 మి.మీ %ఇ% 135 మి.మీ ఉండనుందట.

# జ్ఞానాన్ని పెంచుకోవడం ఐచ్ఛికం కాదు, అవసరం

## - జాతీయ కార్యశాల ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన హెచ్ సీయూ ప్రొఫెసర్ ఉద్గాట

**పటాన్ చెరు :** జ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతోందని, ఈ పరిణామ వేగం సంవత్సరాల నుంచి కేవలం రోజులకు చేరుకుందని, అందువల్ల మనని మనం నవీకరించుకోవడం ఇకపై ఐచ్ఛికం కాదు, అవసరం అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గాట స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాదులోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'పెద్ద భాషా నమూనాలు, ఉత్పాదక కృత్రిమ మేధస్సు' (%బూవీం ఖఅం +వఅవతీఝఅజవ౯ూ×%) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించిన డాక్టర్ ఉద్గాట మాట్లాడుతూ... కృత్రిమ మేధస్సు, సాంకేతికతలో వేగవంతమైన పురోగతి గురించి తెలుసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మౌలిక అంశాలపై పట్టు సాధించడం తప్పనిసరి అయినప్పటికీ,



పురోగతికి నిరంతర అభ్యాసం, విచారించే తత్త్వం అవసరమన్నారు. ఆవిష్కరణలకు కీలకం ప్రశ్నించడంలో ఉంది, ఏదైనా ఎందుకు పనిచేస్తుందో, ప్రత్యామ్నాయాలు ఎందుకు ఉన్నాయో అర్థం చేసుకోవడం అవశ్యమని డాక్టర్ ఉద్గాట వ్యాఖ్యానించారు. ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్ మాట్లాడుతూ.. గీతం ఇటువంటి ప్రభావవంతమైన వర్క్ షాపులను నిరంతరం నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఇందులో పాల్గొంటున్న వారు కృత్రిమ మేధస్సుపై జరిగే పరిశోధన, ప్రయోగాలలో చురుకుగా పాల్గొనాలని



ప్రోత్సహించారు. 'ఇది సంక్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న రంగం. కృత్రిమ మేధస్సు మానవ ఆలోచన ప్రక్రియలను ఎలా అనుకరిస్తుందో అన్వేషించడం ద్వారా, గణనీయమైన మెరుగుదల, పురోగతిని సాధించగలం. ఈ భావనలను నిజంగా అర్థం చేసుకోవడానికి ఆచరణాత్మక అనుభవం కీలకం' అని ఆయన పేర్కొన్నారు. కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, గౌరవనీయ అతిథులను సాదరంగా స్వాగతించగా, సమన్వయకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె.కృష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల నిపుణుల నేతృత్వంలో చర్చలు, ఆచరణాత్మక సెషన్ లు, సహకార అభ్యాసాలతో శుక్రవారం వరకు కొనసాగనుంది.

# నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించనున్న కార్తీక పిల్లల హాస్పిటల్...



## డాక్టర్ నీరుమల్ల అరవింద్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన ఆర్యవైశ్య ప్రతినిధులు....

**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణం లోని కార్తిక పిల్లల హాస్పిటల్ డాక్టర్ నీరుమల్ల అరవింద్ తండ్రి లేని , నిరుపేద వైశ్య పిల్లలకు 12 సంవత్సరాల వరకు ఉచితంగా ఓపి కన్సల్టేషన్ , ంతమైనమందులుఉచితంగాఅందించనున్నారు. సహృదయంతో నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు కోసం వైద్యులు అరవింద్ ముందుకు రావడం గొప్ప విషయం, సంతోషకరమని ఆర్యవైశ్య నేతలు అన్నారు. ఈ మేరకు వైద్యులు అరవింద్ ను కృతజ్ఞతలు తెలియజేశారు .. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్ , ఆర్సి పాత రాధా కిషన్ ,వేణుగోపాల్ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి , పట్టణ ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఉన్నారు.

# భారతదేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది

**- మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు...**
**- స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం...**






**కరీంనగర్ :** దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని , దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వావ లంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థుల కు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణ లు మాట్లాడు తూ పెట్టుబడి , ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మనిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభాధ్యక్షులు , రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలిసభ్యులుఊట్కూరిరాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారతదేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరించాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

# డంపు యార్డ్ పూర్తిగా రద్దు చేయాలి

**- పది రోజుల నుంచి ప్రజలు ఉద్యమిస్తుంటే కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు**
**- పోలీసు చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలి**
**- గుమ్మడిదల, నల్లవల్లి సభలలో సిపిఎం నేత కె.రాజయ్య**
**- పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు**

**పటాన్ చెరు :** నల్లవల్లి ప్యారానగర్ లో డంపు యార్డ్ ని పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం పార్టీ నేత కె.రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం గుమ్మడిదల మండలంలోని నల్లవల్లిల గ్రామంలో జరిగిన సభలో సిపిఎం నేత రాజయ్య పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పది రోజుల నుంచి 13 గ్రామాలలో ఆందోళన చేస్తున్న పోరాటం అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే ప్రజలు ఉద్యమిస్తుంటే జిల్లా కలెక్టర్ ఎందుకు రావడం లేదని, నిద్రపోతున్నారా అని ఆయన ప్రశ్నించారు. వెంటనే కలెక్టర్ ప్రజలతో మాట్లాడాలని, గ్రామ సభలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మొత్తం ఈ ప్రాంతంలో ఉన్న పోలీస్ చెక్ పోస్టులను అన్నింటినీ ఎత్తివేయాలని ఆయన ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యయుతంగానే, శాంతియుతంగానే ఆందోళన కొనసాగిస్తారని ఇప్పటివరకు అలాగే చేశారని, భవిష్యత్తులో కూడ అలాగే చేస్తారని ఆయన అన్నారు. అందుకే వెంటనే చెక్పోస్టులను ఎత్తివేయాలని అన్నారు. అడవిలో పశువులు మేస్తే , కట్టెలు తెచ్చుకున్న





కేసులు పెట్టె ఫారెస్ట్ అధికారులు ఏకంగా డంపింగ్ యార్డ్ కోసం రోడ్డు వేస్తుంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఫారెస్ట్ చట్టాన్ని తుంగలో తొక్కిన డిఎఫ్ఓపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పిసిబి అధికారులు అవినీతిమయమయ్యారని సూట్ కేసులకు అలవాటు పడ్డారని, వాళ్ళు ఏ ఒక్క గ్రామాన్ని కూడ ఎందుకు సందర్శించలేదని ఆయన ఘాటుగా స్పందించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్ళు డంప్ యార్డ్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంతంలో డంప్ యార్డు వస్తే అడవి మొత్తం కాలుష్యం అవుతుందని వాయు కాలుష్యం, భూగర్భ జలాలు, చెరువులు, తాగునీరు మొత్తం కాలుష్యం అవుతాయని రాబోయే తరాలు అంగవైకల్యంతో పుడతారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా పోరాటాలు కనిపించడం లేదా అని అన్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రాజయ్య అన్నారు. కనీసం ఒక్క జిల్లా అధికారి కూడ ఎందుకు పర్యటన చెయ్యడం లేదని, ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు బాధలతో రోడ్ల మీదకు వచ్చి నిరసన చేస్తుంటే కంటికి కనిపించడం లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అనేక గ్రామ ప్రజలు ఆందోళన చేస్తుంటే గ్రామాలలో సభలు ఎందుకు నిర్వహించలేదని, ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదని అన్నారు. గ్రామ సభలు పెట్టకుండా, ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా డంపు యార్డ్ ఆగ మేఘాల మీద పోలీసుల ద్వారా బందోబస్తు పెట్టి నిర్మిస్తున్నరంటే ఏదో దాగి ఉందని అర్థం కాదా? ఏమి దాగకపోతే ఏమి సమస్య లేకపోతే ఇంత పోలీసు నిర్బంధం ఎందుకని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో ఎందుకు గ్రామ సభలు పెట్టి ప్రజలను చైతన్యం చేయలేదని, ఉన్న విషయాలు ఎందుకు వివరించలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సీఐటీయూ నాయకులు శ్రీధర్, హుస్సేన్, రవి, నరసింహ గౌడ్, నర్సాపూర్ ఏరియా సిపిఎం కార్యదర్శి నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి జేఈఈ మెయిన్స్ లో ఇష్టా విద్యార్థుల విజయకేతనం

**- నిష్ణాతులైన అధ్యాపకుల బోధనతో విద్యార్థుల లక్ష్యసాధన**
**- ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట**





**పటాన్ చెరు :** ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలలో ఐఐటి లక్ష్యము ఆశయ సాధనలో ఇష్టా విద్యార్థులు ఒత్తిడి లేని అధ్యయనంతో మంచి ఫలితాలు సాధించారు. నిష్ణాతులైన అధ్యాపకుల బోధన విద్యార్థుల కృషి లక్ష్యసాధన మార్గాన్ని సఫలీకృతం చేసింది. ఐఐటి జేఈఈ మెయిన్స్ లో అసాధ్య మేటిగా నిలుస్తు ఇష్టా విద్య సంస్థలు ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా 99.17% సాధించిన పి.కార్తీక్ ఇష్టా గ్రూప్ సంస్థల చైర్మన్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం కే.కార్తీక్, వినోద్ క్రమశిక్షణ పాటించి ప్రేమ్ కుమార్ పుష్పగుచ్చాలు, శాలువలతో సత్కరించి అభినందించారు. క్రమశిక్షణ పాటించి సన్మార్గంలో ప్రవర్తిస్తూ నిరంతర విజ్ఞానాన్ని సంపూర్ణంగా నేర్చుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని భావి నిర్మాణానికి మార్గదర్శకం కావాలని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ఫలితాన్ని సాధించిన కార్తీక్ ఆనందోత్సవంగా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇష్టాలో నా ముందు సీనియర్ విద్యార్థుల పట్టుదల కాలేజీలో బోధిస్తున్న పాఠ్యాంశాలు ఇస్తున్న శిక్షణ శాస్త్రీయ వాస్తవికత ప్రశ్నించే తత్వముతో ఒత్తిడి లేని అధ్యయనం ఆటలు పాటలు సాంస్కృతిక కళా నైపుణ్యాలు విద్యార్థుల జిజ్ఞాస కాలేజీలో చేరడాన్ని ఆసక్తి చూపించి ఐఐటీ జేఈఈ మెయిన్స్ లో మంచి ఫలితాన్ని సాధించడానికి మార్గం చూపించిందని అందుకు ఇష్టా గ్రూప్ సంస్థల అన్నింటికీ విజ్ఞాన వందనాలు తెలియజేస్తున్నానని ఆనంద భాష్పాల సంతోషాన్ని తెలియజేశారు.

# ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందించిన ఎత్తిపోతల నూతన కార్యవర్గం

**తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం ఇల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా ఐదు మెట్ట గ్రామాలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఇల్లపల్లి ఎత్తిపోతల నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే నల్లమిల్లిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఇల్లపల్లి ఎత్తిపోతలతో తన తండ్రి మూలారెడ్డి కాలం నుంచి అనుబంధం ఉందని తాను 2014లో ఎమ్మెల్యే అయిన తర్వాత ఎత్తిపోతల పథకానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.దీంతో తుమ్మలపల్లి,ఇల్లపల్లి, రంగాపురం, మర్రిపూడి మెట్టు భూముల్లోని రెండు పంటలకు నీరందుతుందని అన్నారు.

# శ్రీ మంజునాథ సంతోషి మాత ఆలయానికి విరాళం అందజేసిన కాంగ్రెస్ నేత చంద్రకాంతరావు...

**కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ మంజునాథ సంతోషి మాత ఆలయానికి పెయింటింగ్ పనులకై తన వంతు విరాళాన్ని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మి నర్సయ్య, దుర్గ ప్రసాద్, లక్ష్మి, కృష్ణ మూర్తి,సతీష్, సత్యనారాయణ, యాదగిరి, రాజు, రాములు, వెంకన్న, రవి,నరేష్,ప్రవీణ్, వేణు, గోపాల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# వాహనాలకు సంబంధించిన ఒరిజినల్స్ పత్రాలు ఉంటే బాధితులకు అందిస్తాం..

**● పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్.**

**పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 13:** గత కొన్ని నెలలుగా ఎలాంటి పత్రాలు లేని ఐదు వాహనాలను పెద్ద శంకరంపేట పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచారు.. ఇందులో డిస్కవరీ 125 ఒక వెహికల్ నం TS29AS4082.. నాలుగు ఆటోలు వెహికల్ నెంబర్ల వారీగా TS15 UD 1030..... AP28UV 4975 షశి నెంబర్ MD2A96AYXKWB15297..:MD2A26AAZ6DW H45589 .. పై నెంబర్లు గల వాహనాలకు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో తీసుకొచ్చి చూపించినచో వాటిని వాహనదారులకు అప్పగించబడునని పెద్ద శంకరంపేట ఎస్ ఐ శంకర్ తెలిపారు..

# సిఎస్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం...

**కూకట్పల్లి:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీదం ఆయిల్ కంపెనీ ఎండి ప్రదీప్ చౌదరిని కలిసి వారిని శాలువాతో సత్కరించారు. గతంలో తనకు ఇచ్చిన మద్దతు సి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా అభివృద్ధి పనులు చేస్తున్నారని కొనియాడారు. బాలాజీనగర్ లో సుమారు 2.5 ఎకరాలు లలో శ్రీదం పార్క్ ని అభివృద్ధి చేసారని తెలిపారు. రెయిన్బో విస్తా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్కూలు ఏర్పాటు చేయవలసిందిగా వారిని కోరారు. వారు సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మార్కెట్ మార్కెటింగ్ సేల్స్ మార్కెటింగ్ చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,శివారెడ్డి పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చైనా నోట మళ్లీ అదే మాట.. వూహాన్ లో టెస్టులు చేయలేదు




**చైనా** :ప్రపంచాన్ని వణికించటమే కాదు.. కొంతకాలం స్తంభింపచేసిన ఈ మహమ్మారిపై బోలెడన్ని థియరీలు బయటకు రావటం తెలిసిందే. నిజా మా? అబద్ధమా? అన్నది పక్కన పెడితే ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులు నమ్మే అంశం.. చైనా లోని వూహాన్ ల్యాబ్ లోనే కరోనా వైరస్ ను క్రత్రిమంగా తయారు చేసి.. దాని లీక్ కార ణంగా జరగకూడనివెన్నో జరిగినట్లుగా ఆరోపి స్తారు. లక్షలాది మంది ప్రాణాల్ని తీసిన ఈ మహమ్మారికి కారణంగా చెప్పే వూహాన్ ల్యాబ్ లో నిర్వహించిన పరీక్షలపై చైనా మరోసారి రియాక్టు అయ్యింది.వూహాన్ ల్యాబ్ లో కరోనా వైరస్ జన్యుమార్పిడి పరిశోధనలు నిర్వహించలేదని మరోమారు స్పష్టం చేసింది. సాంక్రమిక వ్యాధుల పరిశోధనల కోసం అమెరికా ఆర్థిక సాయం చేసిందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చైనా స్పందించింది. కరోనా వైరస్ మీద తాము పరీక్షలు నిర్వహించలేదని పలుమార్లు ఇప్పటికే చెప్పామంటూ.. పాత పాటను పదే పదే పాడేశారు. "వూహాన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలో కరోనా వైరస్ పై గెయిన్ - ఆఫ్ - ఫంక్షన్ స్టడీస్ ఎప్పుడూ నిర్వహించలేదని ఇప్పటికే తాము పలుమారలు స్పష్టం చేశామని పేర్కొంటూ.. తమదేమాత్రం తప్పు లేదని స్పష్టం చేసే ప్రయత్నం చేశారు.చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ.. వైరస్ మూలాల్ని కనుక్కోవటంపై వస్తోన్న అన్ని రకాల రాజకీయ ఆరోపణల్ని తాము వ్యతిరేకిస్తున్నట్లుగా విదేశాంగ శాఖ స్పష్టం చేస్తోంది. చైనాలోని వూహాన్ లయాబ్ లో పరిశోధనల కోసం అమెరికా అంతర్జాతీయ డెవలప్ మెంట్ విభాగం ఫండింగ్ చేసిందన్న ఆరోపణలు సైతం అర్థం లేనివిగా కొట్టేస్తున్నారు. అయితే.. ఈ తరహా వాదనల్ని ఇంతకు ముందు పలుమార్లు ప్రకటించిన చైనా.. ఒకవేళ నిజం ఒప్పుకొని చెంపలేసుకుంటే తప్పిఒచి.. దీనిపై ఎంత మాట్లాడినా.. చివరకు వచ్చే ఫలితం మాత్రం పాతదే కావటం గమనార్హం.

## సంస్కార హీనం చింతమనేనిపై వైసీపీ ఫైర్!

**అమరావతి :** వివాహ వేడుకకు హాజరయ్యారు చింతమనేని ప్రభాకర్. ఈ సమయంలో.. వేదిక వద్ద కారు అడ్డంగా ఉందంటూ రెచ్చిపోయారు.దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యవహారశైలి సంగతి చాలా మందికి తెలిసిందే. ఆయన ఊర మాస్ వ్యవహారాలు చేస్తుంటారని స్థానికులు, తెలిసినవారు చెబుతుంటారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధిగా ఉన్న ఆయన.. ఓ కారు డ్రైవర్ పై అందుకున్న బూతు పురాణం ఇప్పుడు నెట్టింట రచ్చగా మారింది.అవును... చింత మనేని ప్రభాకర్ గురించి పెద్దగా పరిచయం అవసరం లేదనే సంగతి తెలిసిందే. ఆయన వ్యవ హారాలు టీడీపీలోనే చాలా మందికి నచ్చవని చెబుతున్నారు. ఇక..



ఎన్నికల ప్రచార సమయంలో కూడా ఆయన పలువురిపై చేసిన వ్యాఖ్యలు నెట్టింట హల్ చల్ చేశాయి! ఈ క్రమంలో తాజాగా ఓ బూతు పురాణం తెరపైకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే... ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు చింతమనేని ప్రభాకర్. ఈ సమయంలో.. వేదిక వద్ద కారు అడ్డంగా ఉందంటూ రెచ్చి పోయారు. ప్రధానంగా.. ఆ కారు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత అబ్బయ్య చౌదరిది అని అంటున్నారు. ఇ సమయంలో.. ఆ డ్రైవర్ పై చింతమనేని తన పాండిత్య ప్రదర్శించారు. దీనిపై వైసీపీ స్పందించింది.టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని బూతుపురాణం.. పెళ్లి వేదిక వద్ద కారు అడ్డుగా ఉందంటూ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కారు డ్రైవర్ ని బండ బూతులు తిట్టిన చింతమనేని.. డ్రైవర్ బీసీ కావడంతో మరింత అహంకారం చూపిస్తూ దాడికి ప్రయత్నం.. అని చెబుతూ.. "నువ్వు మారవా.. ఇంకెప్పుడు సంస్కారం నేర్చుకుంటావ్ చింతమనేని..?" అని వైసీపీ ప్రశ్నించింది.దీనికి సంబంధించిన వీడియోను వైసీపీ పోస్ట్ చేసింది. అది విన్న నెటిజన్లు చింతమనేనిపై తిట్ల పురాణం అందుకుంటున్నారు.అయిన వ్యక్తి ఇంత నీచంగా, ఇంత సంస్కారహీనంగా ఎలా మాట్లడతారంటూ ప్రశ్నిస్తునారు.

## ఆ మహిళను 'ఉంపుడుగత్తె' అంటారా? బాంబే హైకోర్టుపై సుప్రీం ఫైర్



**ఢిల్లీ :**కేసు విచారణలో భాగంగా ఒక మహిళను ఉద్దేశించి బాంబే హైకోర్టు చేసిన వ్యాఖ్యలను దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. ఒక మహిళను ఉద్దేశించి అలా ఎలా వ్యాఖ్యానిస్తారని సీరియస్ అయ్యింది. బాంబే హైకోర్టుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వైనం చర్చనీయాంశంగా మారింది. ఒక వివాహ సంబంధిత కేసు ఉత్తర్వుల్లో మహిళను ఉద్దేశించి ఉంపుడుగత్తె.. చట్టవిరుద్ధమైన భార్య అంటూ బాంబే హైకోర్టు ఎలా సంబోధిస్తుందని ప్రశ్నించింది. "ఒక మహిళను ఉద్దేశించి వాడే భాషేనా ఇది?" అని ప్రశ్నించింది.
రాజ్యాంగంలోని అధికారణం 21 ప్రకారం.. దేశంలోని ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవనం కొనసాగించే హక్కు ఉందని.. ఒక మహిళను చట్టవిరుద్ధమైన భార్య.. ఉంపుడుగత్తె అని పిలవటం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును ఉల్లంఘించటమే అవుతుందని పేర్కొంది. మహిళలపై లాంటి పదాల్ని వినియోగంచటం రాజ్యాంగ మూల సూత్రాలకు.. ఆదర్శాలకు వ్యతిరేకమన్న సుప్రీంకోర్టు.. "రద్దైన వివాహంలో ఒక పిటిషన్ అయిన మహిళపై ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. హైకోర్టు పూర్తిస్థాయి ధర్మాసనం ఇచ్చిన తీర్పులో ఇలాంటి అభ్యంతరకర పదజాలం కనిపించటం భాదాకరం"
అని పేర్కొన్నారు.సుఖ్ బీర్ సింగ్ వర్సెస్ సుఖ్ బీర్ కౌర్ వివాహం రద్దు తర్వాత జీవితభాగస్వామికి శాశ్వత భరణం.. తాత్కాలిక భ్రతి ఇవ్వొచ్చని పేర్కొన్నారు. అయితే.. ఇది కేసులో వాస్తవాలను అనుసరించి.. పార్టీల ప్రవర్తనను అనుసరించి మారుతుందని పేర్కొన్నారు. హిందూ వివాహ చట్టం 1955 లోని సెక్షన్ 11 ప్రకా రం పెళ్లి రద్దుఅయితే.. సెక్షన్ 25 ప్రకారం శాశ్వత భరణం లేదా భ్రతి పొందొచ్చంటూ ధర్మా సనం పేర్కొంది. మహిళను ఉద్దేశించి అవమానకర పదాన్ని వాడిన అంశంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో జస్టిస్ అభయ్. ఎస్.ఓక్, జస్టిస్ అమానుల్లా, జస్టిస్ జార్జ్ మసీహ్ లు ఉన్నారు.

## కేసీఆర్ సమర్థతకు మరో మచ్చ.. సచివాలయం పెచ్చులూడి వాహనం డ్యామేజ్



**రామగుండం** :తెలంగాణ సచివాలయంలోని ఏడో అంతస్తులోని పీవోపీ పార్టిషన్ పెచ్చులూడి కిందకు పడిపోవటం.. ఈ సందర్భంగా అక్కడే నిలిచి ఉన్న 'కారు' ధ్వంసం కావటం షాకింగ్ గా మారింది.నిద్ర లేచింది మొదలు పడుకునే వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని.. ఆయన ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే బీఆర్ఎస్ నేతలకు బ్యాడ్ న్యూస్ గా ఈ ఉదంతాన్ని చెప్పాలి. తెలంగాణకు ఐకానిక్ భవనాల్ని నిర్మించిన ఘనత తమదేనని తరచూచంకలు గుద్దుకునే గులాబీ నేతల గుండెల్లో గుబులు పుట్టే పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ సచివాలయంలోని ఏడో అంతస్తులోని పీవోపీ పార్టిషన్ పెచ్చులూడి కిందకు పడిపోవటం.. ఈ సందర్భంగా అక్కడే నిలిచి ఉన్న 'కారు' ధ్వంసం కావటం షాకింగ్ గా మారింది.తాజా పరిణామంతో నిర్మాణ లోపాల మీద అందరి చూపు పడేలా చేసింది తాజా ఉదంతం. సీఎం ఛాంబర్ అంతస్తు వెలుపల ఉన్న పీవోపీ పార్టిషన్ పెచ్చులూడి పడిపోవటం.. అక్కడే నిలిచి ఉన్న రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారు మీద పడ్డాయి. లక్కీగా ఆ టైంలో కారులో ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం త్రుటిలో తప్పినట్లైంది. దీంతో భద్రతా సిబ్బంది అలెర్టు అయ్యారు.నాణ్యతకు నిదర్శనంగా సచివాలయం నిలుస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న వేళ.. నిర్మాణం పూర్తై రెండేళ్లు మాత్రమే అయిన వేళలో..ఇలా మారింది.

# కేరళ ర్యాగింగ్ హారర్ మర్మాంగాలపై డంబెల్స్.. కంపాస్ తో గుచ్చటం



**కేరళ** :ఎవరెంత చెప్పినా దేశంలోని పలు కాలేజీల్లో గుట్టుచప్పుడు కాకుండా ర్యాంగింగ్ కంటిన్యూ అవుతుంది. పరిచయం పేరుతో సాగే ఈ అమానుషకాండకు సంబంధించి కొన్నిసార్లు షాకింగ్ ఉదంతాలు వెలుగు చూస్తుంటాయి. తాజాగా చెప్పేది కూడా ఆ కోవకే వస్తుంది. కేరళలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో చోటు చేసుకున్న ర్యాగింగ్ టెర్రర్ గురించి తెలిస్తే నోట మాట రాదంతే. జూనియర్ల పట్ల సీనియర్లు వ్యవహరించిన తీరు.. వారిని పెట్టిన హింస గురించి తెలిస్తే.. వీళ్లు విద్యార్థులేనా? అన్న భావన కలుగక మానదు.
అత్యంత క్రూరంగా.. అమానుషంగా జూనియర్లను హింసిస్తున్న ఐదుగురు సీనియర్లను కేరళ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తమకు ఎదురైన ఆరాచకం గురించి జూనియర్ విద్యార్థులు వాపోయారు. గడిచిన మూడునెలలుగా ర్యాంగింగ్ పేరుతో సాగుతున్న ఈ రచ్చ గురించి వారు చెబుతూ.. "జూనియర్లను నగ్నంగా నిలబెట్టటం.. భౌతికంగా హింసిచంటం లాంటివి చేసేవారు" అంటూ వారి అరాచకం గురించి వివరంగా చెప్పుకొచ్చారు."విద్యార్థుల మర్మాంగాలపై డంబెల్స్ పెట్టేవారు. కంపాస్ లోని వస్తువులతో ప్రైవేటు భాగాలపై గుచ్చేవారు. చివరకు గాయాలకు లోషన్ రాసేవారు.దీంతో పాటు ముఖాలకు.. నోళ్లకు.. తలలకు క్రీమ్ రాసుకోవాలని ఆదేశించేవారు. తరచూ డబ్బులు లాక్కునేవారు. ఆ డబ్బులతో లిక్కర్ కొనుగోలు చేసేవారు" అంటూ విద్యార్థులు ఫిర్యాదు చేయటంతో ఈ దారుణ ర్యాగింగ్ ఉదంతం వెలుగు చూసింది.డిసెంబరు 13న జూనియర్ విద్యార్థిని సీనియర్ విద్యార్థులు దారుణంగా హింసించారని.. ఆ రోజురాత్రి జరిగినఅరాచకం గురించి తెలిస్తే షాక్ తినాల్సిందే. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం చూస్తే.. "ఆ రోజు రాత్రి జూనియర్ గదుల్లోకి సీనియర్లు వచ్చారు. కాళ్లు.. చేతలను తాళ్లతో కట్టేశారు. అనంతరం లోషన్ ను ఒంటిపై పోశారు. డివైడర్ తో గాయాలు చేశారు.దీనంతటినీ వీడియో తీయాలని మరో జూనియర్ ను ఆదేశించారు" అని పేర్కొన్నారు. సీనియర్లు పెట్టే హింసను తట్టుకోలేకపోయిన ముగ్గురు జూనియర్లు కొట్టాయంలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ర్యాగింగ్ కు పాల్పడుతున్న థర్డ్ ఇయర్ కు చెందిన ఐదుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వారిపై కేసులు నమోదు చేశారు. కేరళ ర్యాగింగ్ ఉదంతం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ఎప్పుడూ చూడని రీతిలో గౌతమ్అదానీలో కొత్త యాంగిల్



**హైదరాబాద్** :గౌతమ్ శాంతిలాల్ అదానీ అన్నంతనే కాస్తంత కన్ఫ్యూజ్ అవుతాం. కారణం.. అందరికి సుపరిచితమైన పేరు గౌతమ్ అదానీ మాత్రమే. అత్యంత వేగంగా తన గ్రూపును పెంచి పెద్దది చేయటమేకాదు.. ప్రపంచ కుబేరుల స్థానంలోనూ చోటు సాధించిన ఆయన జోరు ఎంతలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మోడీషాలకు అత్యంత సన్నిహి తుడన్న పేరున్న గౌతమ్ అదానీలో ఇప్పటివరకు బయటకు రాని ఒక కొత్త యాంగిల్ కొడుకు పెళ్లి సందర్భంగా బయటకు వచ్చింది.పెళ్లి వేడుకుల వేళ.. ఆయన ఎమోషన్ అయ్యారు. కొడుకు పెళ్లిలో ప్రసంగించిన ఆయన.. తన కొడుకు జీత్ అదానీ.. ఆయన తల్లి ప్రీతి అదానీ మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం గురించి మాట్లాడి గుండెల్ని టచ్ చేశారని చెప్పాలి. తన కొడుకు పెళ్లిని విలాసవంతంగా కాకుండా.. నార్మల్ గా నిర్వహించారు. ఈ విషయాన్ని ముందే తెలియజేశారు కూడా. తన కొడుకు జీత్.. కోడలు దివాలను ఉద్దేశించి మాట్లాడిన గౌతమ్ అదానీ.. "మీరిద్దరు వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. ఇవి మాకు కేవలం ఆనంద క్షణాలు మాత్రమే కాదు. ఎంతోమంది పేదల జీవితాలను మార్చేకార్యక్రమాలకు నాంది పలుకుతుంది. వీరిద్దరూ జీవితాంతం దాత్రత్వం.. బాధ్యతలను పంచుకుంటూ గడపాలి" అన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.
తన ప్రసంగంలో బాగంగా తన సతీమణి ప్రీతి అదానీ గురించి మాట్లాడటమేకాదు.. ఆమెను పొగడ్తలతో ముంచెత్తారు. ఒక మహిళ బిడ్డకు జన్మను ఇవ్వటమే కాదు.. తన చిన్నారి కలల కోసం ఏకంగా ఆమె జీవితాన్ని అంకితం చేస్తుందనటంలో సందేహం లేదు. జీత్ అదానీ వెనకున్న నిజమైన శక్తి.. అతడి తల్లి ప్రీతి అదానీ. ఆమె ప్రేమే.. అతడ్ని మార్గనిర్దేశం చేస్తూ ముందుకు నడిపించిందన్నారు.ఈ సందర్భంగా కొడుకు జీత్ ను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. 'జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నావు. మీరు వేసిన ప్రతీ అడుగు ఆమె పంచిన ప్రేమ.. త్యాగాల ఫలితమేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకో. ఆమె మీకు బలం. క్లిష్ట పరిస్థితుల్లోనూ అమ్మ మీ వెంటే ఉంటుంది" అంటూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మా రాయి. అదానీ నోటి నుంచి ఈ తరహా వ్యాఖ్యలు వినపడవని చెబుతున్నారు. గుజరాత్ కుచెందిన ప్రముఖ వజ్రాల వ్యాపారి జైమిన్ షా కుమార్తె దివాతో.. జీత్ అదానీ వివాహం ఈ నెల ఏడున జరగటం తెలిసిందే.వీరి వివాహ వేడుక సందర్భంగా ప్రతి ఏడాది 500 మంది దివ్యాంగ సోదరీమణుల పెళ్లిళ్ల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ ప్రయత్నం ద్వారా దివ్యాంగులైన ఆడబిడ్డలు.. వారి కుటుంబాలు ఆనందంతో.. గౌరవంతో ముందుకు సాగుతాయన్న ఆలోచనే ఈ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు. తన ప్రసంగంలో గౌతమ్ అదానీ ప్రస్తావించిన ఆయన సతీమణి ప్రీతి అదానీ విషయానికి వస్తే.. అత్యంత సంపన్నురాలు అయినప్పటికి సాదాసీదాగా ఉండటం ఆమె ప్రత్యేకతగా చెబుతారు.గౌతమ్ అదానీ భార్యగా తెలిసినప్పటికీ.. ఆమె ఒక డెంటిస్ట్. సంపన్న వ్యాపారవేత్త సతీమణిగా ఎక్కువఫోకస్ అయినప్పటికి ఆమెను విద్యావేత్తగా పలువురు అభివర్ణిస్తారు. అదానీ గ్రూపు నిర్వహించే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమ హెడ్ గా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా ఆమె చీరలు.. సల్వార్ సూట్స్ ధరిస్తుంటారు. సాదా రంగు కాటన్ చీరల్ని ధరించేందుకు ఆసక్తి చూపుతారు. లైట్ కలర్ సల్వార్ కమీజ్ సూట్ లో కనిపిస్తూ ఉంటారు. 1986లో గౌతమ్ అదానీతో ఆమెకు వివాహమైంది. 1996లో ఆమె ఒక ఎన్జీవోను ప్రారంభించారు. దీని ద్వారా పట్టణ.. గ్రామీణ ప్రాంతాల మధ్య కనిపించని అంతరాన్ని తగ్గించటంగా చెబుతారు. ఈ సంస్థ అనేక రంగాల్లో పని చేస్తోంది.

# ఫ్లడ్ లైట్లు బరి కోడి పందేల సెటప్ లెక్కే వేరట!



**హైదరాబాద్:** రెండు రోజుల క్రితం హైదరాబాద్ మహానగర శివారులో నిర్వహించిన భారీ కోడి పందేలకు సంబంధించి సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి. మొయినాబాద్ మండలం తొల్కట్టలోని ఒక ఫామ్ హౌస్ లో జరుగుతున్న ఈ భారీ కోడి పందేల సెటప్ చూస్తే మతి పోతుందనిచెబుతున్నారు. దీనికి కారణం సంక్రాంతి వేళలో.. ఏపీలోని గోదావరి జిల్లాల్లో ఏర్పాటు చేసే పండుగ బరులకు ఏ మాత్రం తగ్గని రీతిలో ఇవి ఉండటం గమనార్హం.మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత పోలీసులు నిర్వహించిన దాడుల్లో 61 మంది చిక్కారు. వీరి నుంచి రూ.30 లక్షల క్యాష్ తో పాటు.. రూ.కోటి పైనే బెట్టింగ్ కాయిన్లు పోలీసులకు చిక్కాయి. 80 కోళ్లు.. 50 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే ఉన్నట్లు చెబుతున్నారు. కోడి పందేల్ని నిర్వహిస్తున్న బరి వద్ద చేసిన ఏర్పాట్లు చూసిన పోలీసులు సైతం విస్మయానికి గురైనట్లుగా తెలుస్తోంది. భారీ ఫ్లడ్ లైట్ల వెలుతురులో ఈ పోటీల్నినిర్వహిస్తున్నట్లుగా తేలింది. కోడి పందేల్ని చూసేందుకు గ్యాలరీలను కూడా ఏర్పాటు చేయటం చూసిన వారంతా పక్కా ఏర్పాట్లతో పందేల్ని నిర్వహిస్తున్నట్లుగా చెబుతున్నారు.ఇంతకూ ఈ ఫామ్ హౌస్ ఎవరిది? అన్నది ప్రశ్నగా మారింది. విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇది బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి చెందిన ఫామ్ హౌస్ గా చెబుతున్నారు. దాదాపు 11 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఫాంహౌస్ లో ఏపీలోని కోనసీమ జిల్లాకు చెందిన వ్యాపారి భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ ఈ పందేల్ని నిర్వహిస్తున్నట్లుగా తేలింది. ప్రస్తుతం నార్సింగ్ లో ఉండే ఇతడు.. ఏపీలో కోడి పందేల నిర్వహణలో మంచి అను భవం ఉందని చెబుతున్నారు. ఇతడ్ని సైతం పోలీసులు అదు పులోకి చెబుతున్నారు.

# రూ.50 నోట్ల పై కొత్త సంతకం



**హైదరాబాద్:**కొత్తగా విడుదలయ్యే రూ.50 నోట్ మీద ఇప్పటివరకు ఉన్న సంతకానికి బదులుగా.. కొత్త సంతకంతో రానుంది. ఇప్పటివరకు రిజర్వుబ్యాంక్ పాత గవర్నర్ శక్తికాంత దాస్ సైన్ తో చలామనీలో ఉండేవి. అందుకు బదులుగా తాజాగా కొత్త గవర్నర్ సంతకంగా నోట్లు విడుదలైనట్లుగా రిజర్వు బ్యాంక్ పేర్కొంది. గత ఏడాది ఆర్ బీఐ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ మల్హోత్రా సంతకం చేసి రూ.50 నోట్లను విడుదల చేస్తున్నట్లుగా రిజర్వు భ్యాంక్ వెల్లడించింది.ఇప్పటికే మార్కెట్ లో ఉన్న పాత నోట్లు యథావిధిగా చెల్లుబాటు కానున్నాయి. ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన మల్హోత్రా సంతకంతో నోట్లు జారీ కావటం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. గత ఏడాది డిసెంబరులో ఆయన భారత రిజర్వు బ్యాంక్ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టారు. మహాత్మా గాంధీ సిరీస్ లో ప్రింట్ అయ్యే కొత్త సిరీస్ ను ఆయన సంతకంతోనే రిలీజ్ చేసినట్లుగా చెబుతున్నారు.ఇక కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా విషయానికి వస్తే.. ఆయన కాన్పూర్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

# అహ్మదాబాద్ వన్డే టీమిండియా రికార్డులే రికార్డులు..



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా 142 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది. మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆటగాళ్లు పలు రికార్డులను నెలకొల్పారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, బ్యాటర్లుగా కోహ్లీ, గిల్ పలు మైలు రాళ్లను చేరుకున్నారు.అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా క్రికెటర్లు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టారు. మొదట బ్యాటర్లు మెరవగా, తర్వాత బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా 142 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది. మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆటగాళ్లు పలు రికార్డులను నెలకొల్పారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, బ్యాటర్లుగా కోహ్లీ, గిల్ పలు మైలు రాళ్లను చేరుకున్నారు.రోహిత్ శర్మ నాయకత్వంలో టీం ఇండియా నాలుగు ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. దీంతో ఎక్కువ క్లీన్‌స్వీప్‌లు చేసిన తొలి భారత కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ నాయకత్వంలో టీమిండియా.. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్, తాజాగా ఇంగ్లండ్‌పై వైట్‌వాష్ చేసింది. గతంలో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీల నాయకత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్‌స్వీప్ చేసింది. ఇక, గత 14 సంవత్సరాలలో భారత జట్టు వన్డే సిరీస్‌లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది. తాజా వన్డేలో హాఫ్ సెంచరీ సాధించిన విరాట్ కోహ్లీ ఆసియా గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో 16 వేల పరుగులను పూర్తి చేశాడు. ఈ ఘనతను సాధించడానికి సచిన్ 353 ఇన్నింగ్స్‌లు ఆడగా, విరాట్‌కు 340 ఇన్నింగ్స్‌లు మాత్రమే పట్టాయి. ఇక, యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కూడా పలు రికార్డులు నమోదు చేశాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో శుభ్‌మాన్ గిల్ మూడు ఫార్మాట్లలో సెంచరీలు సాధించాడు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ ఆటగాడు అతనే. అలాగే వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు చేసిన ఆటగాడిగా కూడా రికార్డు నెలకొల్పాడు. అలాగే తక్కువ ఇన్నింగ్స్‌లలోనే ఏడు వన్డే సెంచరీలు చేసిన ఆటగాడిగా కూడా రికార్డు నెలకొల్పాడు.

# గిల్ సూపర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన భారత్..




అహ్మదాబాద్: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన భారత్.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీసను 3-0తో క్లీన్‌స్వీప చేసింది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) సెంచరీతో చెలరేగడంతో.. బుధవారం ఏకపక్షంగా సాగిన మూడో, ఆఖరి వన్డేలో భారత్ 142 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. తొలుత భారత్ 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. కోహ్లీ (55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయాస్ అయ్యర్ (64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78), రాహుల్ (40) రాణించారు. రషీద్ నాలుగు, మార్క్ ఉడ్ 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలింది. అట్కిన్సన్ (38), బాంటన్ (38) టాప్ స్కోరర్లు. అక్షర్, అర్ష్‌దీప్, హర్షిత్, హార్దిక్ తలో 2 వికెట్లు దక్కించుకొన్నారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్, కోహ్లీ టచ్‌లోకి రాగా.. తన ఎంపికను ప్రశ్నిస్తున్న వారికి గిల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస'తో సమాధానమిచ్చాడు. పోరాటమే లేకుండా..: భారీ లక్ష్యం కోసం బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు సాల్ట్ (23), డకెట్ (34) దూకుడైన ఆరంభాన్నిచ్చినా.. భారత స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఇంగ్లండ్ బ్యాటర్లు మరోసారి చేతులెత్తేశారు. ఈ దశలో బాంటమ్‌కి జతకలసిన రూట్ (24) జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. దీంతో 15వ ఓవర్లో ఇంగ్లండ్ వంద పరుగులు దాటింది. అయితే, సిక్స్‌తో గేర్ మార్చే ప్రయత్నం చేస్తున్న బాంటన్‌ను కుల్దీప్ బోల్తాకొట్టించాడు. 21వ ఓవర్‌లో రూట్‌ను అక్షర్ బౌల్డ్ చేయడంతో.. ఇంగ్లండ్ 136/4తో కష్టాల్లో పడింది. బట్లర్ (6), బ్రూక్ (19)ను హర్షిత్ పెవిలియన్ చేర్చడంతో.. మ్యాచ్ భారత్‌వైపు మొగ్గింది. అట్కిన్సన్ కొంత ప్రతిఘటించినా.. లివింగ్‌స్టోన్ (9), రషీద్ (0), ఉడ్ (9) అలా వచ్చి ఇలా వెళ్లారు.బ్యాటర్లు భళా..: ఓపెనర్ గిల్ సూపర్ సెంచరీతో భారీ స్కోరుకు బాటలు వేయగా.. ఫామ్ కోసం తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో టచ్‌లోకి రావడం అభిమానులకు ఊరటనిచ్చింది. ఇక, జోరుమీదున్న అయ్యర్ అదే తరహా దూకుడును ప్రదర్శించడంతో.. టీమిండియా సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. కోహ్లీతో కలసి రెండో వికెట్‌కు 116 పరుగులు జోడించిన గిల్.. అయ్యర్‌తో కలసి మూడో వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టిదెబ్బ తగిలింది. గత మ్యాచ్‌లో శతకంతో జోరుమీదున్న రోహిత్ (1)ను ఉడ్ క్యాచవుట్ చేశాడు. అయితే, గిల్ మాత్రం ఆరంభం నుంచే చక్కని స్ట్రోక్ ప్లేతో బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. మరోవైపు క్రీజులో కుదురుకొనేందుకు కొంత సమయం తీసుకొన్న విరాట్ ఆ తర్వాత బ్యాట్‌కు పనిచెప్పడంతో తొలి పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 52/1తో నిలిచింది. 17వ ఓవర్‌లో ఫోర్ కొట్టిన గిల్ ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. జట్టు స్కోరు సెంచరీ మార్క్ దాటింది. ఆ తర్వాతి ఓవర్‌లో లివింగ్‌స్టోన్ బౌలింగ్‌లో సిక్స్ బాదిన విరాట్.. సింగిల్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్నాడు. అయితే, కోహ్లీని అద్భుతమైన బంతితో క్యాచవుట్ చేసిన రషీద్ జట్టుకు కావాల్సిన బ్రేక్ అందించాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన అయ్యర్ కూడా ధాటిగా ఆడడంతో రన్‌రేట్ ఎక్కడా తగ్గలేదు. దీంతో సగం ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 161/2తో పటిష్టంగా కనిపించింది.క్రమంగా 90ల్లోకి అడుగుపెట్టిన గిల్.. ఉడ్ బౌలింగ్‌లో ఫోర్‌తో శతకం పూర్తి చేసుకొన్నాడు. అయితే, రషీద్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడే క్రమంలో బౌల్డ్ అయ్యాడు. ఆ సమయానికి భారత్ స్కోరు 35 ఓవర్లలో 228/3. ఇక రషీద్ బౌలింగ్‌లో లెగ్ సైడ్ పడిన బంతిని ఆడే క్రమంలో అయ్యర్ అనవసరంగా వికెట్ పారేసుకోవడంతో.. చివరి 10 ఓవర్లలో భారత్ ఆశించినంత వేగంగా స్కోరు చేయలేక పోయింది. రాహుల్‌ను మహమూద్, హార్దిక్ (17)ను రషీద్ అవుట్ చేశారు. అక్షర్ పటేల్ (13), సుందర్ (14), హర్షిత్ (13) భారీ షాట్లు ఆడే క్రమంలో పెవిలియన్ చేరారు.స్కోరు బోర్డుభారత్: రోహిత్ (సి) సాల్ట్ (బి) ఉడ్ 1, గిల్ (బి) రషీద్ 112, కోహ్లీ (సి) సాల్ట్ (బి) రషీద్ 52, అయ్యర్ (సి) సాల్ట్ (బి) రషీద్ 78, రాహుల్ (ఎల్బీ) మహమూద్ 40, హార్దిక్ (బి) రషీద్ 17, అక్షర్ (సి) బాంటన్ (బి) రూట్ 13, సుందర్ (సి) బ్రూక్ (బి) ఉడ్ 14, హర్షిత్ (సి) బట్లర్ (బి) అట్కిన్సన్ 13, అర్ష్‌దీప్ (రనౌట్) 2, కుల్దీప్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 13బీ మొత్తం: 50 ఓవర్లలో 356 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-6, 2-122, 3-226, 4-259, 5-289, 6-307, 7-333, 8-353, 9-353, 10-356బీ బౌలింగ్: మహమూద్ 10-0-68-1, ఉడ్ 9-1-45-2, అట్కిన్సన్ 8-0-74-1, రూట్ 5-0-47-1, రషీద్ 10-0-64-4, లివింగ్‌స్టోన్ 8-0-57-0.ఇంగ్లండ్: సాల్ట్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23, డకెట్ (సి) రోహిత్ (బి) అర్ష్‌దీప్ 34, బాంటన్ (సి) రాహుల్ (బి) కుల్దీప్ 38, రూట్ (బి) అక్షర్ 24, బ్రూక్ (బి) హర్షిత్ 19, బట్లర్ (బి) హర్షిత్ 6, లివింగ్‌స్టోన్ (స్టంప్డ్) రాహుల్ (బి) సుందర్ 9, అట్కిన్సన్ (బి) అక్షర్ 38, రషీద్ (బి) హార్దిక్ 0, మార్క్ ఉడ్ (సి) అయ్యర్ (బి) హార్దిక్ 9, మహమూద్ (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 34.2 ఓవర్లలో 214 ఆలౌట్‌బీ వికె ఓట్ల పతనం: 1-60, 2-80, 3-126, 4-134, 5-154, 6-161, 7-174, 8-175, 9-193. బౌలింగ్: అర్ష్‌దీప్ 5-0-33-2, హర్షిత్ రాణా 5-1-31-2, 38-1.

# ఆర్సీబీ కేప్టెన్‌గా రూ.11 కోట్ల ప్లేయర్ అమ్మో..కప్ కొట్టేద్దామనే

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. కొత్త కేప్టెన్‌గా పేరును కొద్దిసేపటి కిందటే ప్రకటించింది. డైనమిక్ మిడిలార్డర్ బ్యాటర్ రజత్ పటిదార్‌ను కేప్టెన్‌గా అపాయింట్ చేసింది. ఈ మేరకు బెంగళూరులోని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. గత సీజన్ వరకూ రాయల్ ఛాలెంజర్స్‌కు కేప్టెన్‌గా వ్యవహరించాడు ఫాఫ్ డుప్లెసిస్. ఈ సీజన్‌లో అతన్ని కంటిన్యూ చేయదలచుకోలేదు. ఈ సీజన్ వేలంపాట కోసం అతన్ని రిలీజ్ చేసింది కూడా. ఆ తరువాత కెప్టెన్సీ పగ్గాలు అనేవి ఎవరికీ దక్కలేదు. కొద్దిరోజుల పాటు విరాట్ కోహ్లీ పేరు వినిపించింది గానీ అది కూడా వాస్తవరూపాన్ని దాల్చలేకపోయింది.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో..ఇప్పుడు తాజాగా ఈ ఐపీఎల్ 2025 సీజన్ కోసం రజత్ పటిదార్‌ను కేప్టెన్‌గా ఎంపిక చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తానుప ప్రాతినిధ్యాన్ని వహించిన మధ్యప్రదేశ్ రంజీ జట్టును ఫైనల్స్ వరకూ తీసుకెళ్లగలిగాడు రజత్ పటిదార్. అదే ఇప్పుడతనికి వరమైంది. చక్కగా కలిసొచ్చింది. 2021లో ఐపీఎల్‌లోకి..2021లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు పటిదార్. అటు పేస్ బౌలింగ్, ఇటు స్పిన్‌నూ ఎదుర్కొనడంలో సమర్థుడు. ఆర్సీబీ తరపున 27 మ్యాచ్‌లు ఆడాడు. 158.85 స్ట్రైక్ రేట్‌తో 799 పరుగులు చేశాడు. మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ చేసుకున్న ప్లేయర్లల్లో పటిదార్ కూడా ఒకడు. విరాట్ కోహ్లీ, యష్ దయాల్ రిటైన్ అయ్యారు అప్పట్లో. అతని



రిటైన్‌మెంట్ మొత్తం 11 కోట్ల రూపాయలు.రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు కొత్త దిశానిర్దేశం..పటిదార్ నియామకం రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు కొత్త దిశానిర్దేశం లాంటిదే. విరాట్ కోహ్లీ, డుప్లెసిస్ చాలా సంవత్సరాలుగా జట్టుకు నాయకత్వం వహిస్తూ వచ్చారు. కోహ్లీ మొదటిసారిగా 2011లో స్టాండ్‌బైగా ఆర్సీబీ పగ్గాలు అందుకున్నాడు. 2012లో ఫుల్ టైమ్ కేప్టెన్ అయ్యాడు. 2021 సీజన్ వరకు జట్టుకు నాయకత్వం వహించాడు.కొత్త రక్తం..కోహ్లీ కెప్టెన్సీలోఆర్సీబీ 2015లో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది.

## ఐపీఎల్ 2025.. ఆర్సీబీకి కొత్త కెప్టెన్ వచ్చేశాడు..

# ఇకనైనా రాత మారేనా..?



మళ్లీ విరాట్ కోహ్లీనే బెంగళూరు కెప్టెన్‌గా నియమిస్తారని వార్తలు వస్తున్న వేళ ఆర్సీబీ కొత్త నాయకుడితో ముందుకు వచ్చింది. యువ బ్యాటర్ రజిత్ పటీదార్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఆర్సీబీ నిర్ణయం తీసు కుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.కొత్త కెప్టెన్ వచ్చేశాడు. మళ్లీ విరాట్ కోహ్లీనే బెంగళూరు కెప్టెన్‌గా నియ మిస్తారని వార్తలు వస్తున్న వేళ ఆర్సీబీ కొత్త నాయకుడితో ముందుకు వచ్చింది. యువ బ్యాటర్ రజిత్ పటీదార్ నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది గత సీజన్‌లో ఆర్సీబీకి కెప్టెన్ అయిన డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. దీంతో ఆర్సీబీకి కొత్త కెప్టెన్ ఖాయం అని అందరూ అనుకున్నారు. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యాలు కెప్టెన్ రేసులో నిలిచారు. మరోసారి కోహ్లీ వైపు ఆర్సీబీ మొగ్గు చూపుతుందని కూడా చాలా మంది అనుకున్నారు. అయితే అనూహ్యంగా యువ బ్యాటర్ రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా నియమిస్తూ ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆర్సీబీ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.31 ఏళ్ల రజత్ పటీదార్ ఇప్పటివరకు టీమిండియా తరఫున ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. 2023లో టీమిం డియా తరఫున వన్డేలోకి అరంగేట్రం చేశాడు. 2024లో టెస్ట్ మ్యాచ్ అరంగేట్రం చేశాడు. ఐపీ ఎల్‌లోకి 2021లో అడుగు పెట్టాడు. ఇప్పటివరకు 27 ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడిన రజ త్ పటీదార్ 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఆర్సీబీ ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ సాధించలేదు. మరి, కొత్త కెప్టెన్ అయినా ఆర్సీబీ రాత మారుస్తాడేమో చూడాలి.

# రిస్క్ తీసుకోకూడదనే

**న్యూఢిల్లీ:** ఊహించినదే జరిగింది. భారత జట్టు పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ చివరి టెస్ట్ సందర్భంగా బుమ్రా వెన్ను గాయానికి లోనైన సంగతి తెలిసిందే. దాంతో ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత నుంచి అతడు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో పునరావాసం పొందుతున్నాడు. ఐదు వారాల పునరావాసం తర్వాత బుమ్రాకు స్కానింగ్ చేశారు. అందులో బాగానే ఉన్నట్టు తేలింది. కానీ చాంపియన్స్ ట్రోఫీ నాటికి బౌలింగ్ చేసే స్థాయికి అతడు ఫిట్‌నెస్ సంతరించుకున్నాడా..లేడా..అన్నది కచ్చితంగా తేల్చలేకపోయారు. దాంతో రిస్క్ తీసుకోకూడదని చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నిర్ణయించాడు. ఫలితంగా చాంపియన్స్ ట్రోఫీ ప్రాథమిక జట్టు నుంచి బుమ్రాను తొలగించారు. అతడి స్థానంలో మరో పేసర్ హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. అలాగే తొలుత ప్రకటించిన జట్టులో ఉన్న జైస్వాల్‌ను తప్పించారు.అతడికి బదులు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎంపిక చేశారు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తన



తొలి మ్యాచ్‌ను ఈనెల 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఇక జట్టులో కెప్టెన్ రోహిత్‌తోపాటు వైస్ కెప్టెన్ గిల్, కోహ్లీ, శ్రేయాస్, రాహుల్, పంత్, హార్దిక్, అక్షర్, వాషింగ్టన్, కుల్దీప్, హర్షిత్, షమి, అర్ష్‌దీప్, జడేజా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.పునరాగమనం ఎప్పుడు?బుమ్రా పోటీ క్రికెట్‌లోకి మళ్లీ ఎప్పుడు అడుగుపెడతాడనేది ప్రశ్న. చాంపియన్స్ ట్రోఫీకి దూరమవడంతో మరికొన్ని వారాలు అతడు ఎన్‌సీఏలోనే పునరావాసంలో ఉంటాడని సమాచారం. ఇక..ఐపీఎల్ వచ్చేనెల 21న ప్రారంభం కానుంది. ఆ టోర్నీలో బౌలింగ్ చేసే స్థాయికి సిద్ధమయ్యేలా అతడు ఎన్‌సీఏలో కొనసాగనున్నట్టు తెలిసింది. ఐపీఎల్‌లో బౌలింగ్ చేయడం ద్వారా..జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్ట్ సిరీసకు బుమ్రాను సిద్ధం చేయాలనేది ప్రణాళిక.

# బాధలో ఉన్న బావుమాపై దూసుకెళ్లిన పాక్ ప్లేయర్లు మీరు మారరేంట్రా



ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్తాన్ జట్టు వివాదాల్లో చిక్కుకుంది. ఆతిథ్య దేశం పట్ల సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది. ఆ జట్టు ప్లేయర్లు ప్రవర్తించిన విధానంపై మండిపడుతున్నారు. ఆగ్రహావేశాలను తెలియజేస్తోన్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు మూడు దేశాల సిరీస్‌కు ఆతిథ్యాన్ని ఇచ్చింది పాకిస్తాన్. న్యూజిలాండ్- పాకిస్తాన్- దక్షిణాఫ్రికా ఇందులో తలపడుతున్నాయి. ఈ సిరీస్‌లో భాగంగా బుధవారం రాత్రి కరాచీ స్టేడియంలో జరిగిన పాకిస్తాన్- దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో ఈ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది.తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. ఓపెనర్ టెంబా బావుమా అద్భుతంగా రాణించాడు. 96 బంతుల్లో 13 ఫోర్లతో 82 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్లు మాథ్యూ బ్రీట్జె, హెన్రిచ్ క్లాసెన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు.మాథ్యూ- 84 బంతుల్లో ఒక సిక్స్, 10 ఫోర్లతో 83, క్లాసెన్- 56 బంతుల్లో మూడు సిక్సర్లు, 11 ఫోర్లతో 87 పరుగులు చేశారు. లోయర్ ఆర్డర్‌లో కైలె వెరెన్నె 32 బంతుల్లో 44 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడటంతో దక్షిణాఫ్రికా 352 పరుగుల భారీ స్కోర్ చేయగలిగింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్.. రెచ్చిపోయి ఆడింది. ఇంకా ఒక ఓవర్ మిగిలివుండగానే 355 పరుగులు చేసింది. ఈ క్రమంలో ఆ జట్టు కోల్పోయింది నాలుగు వికెట్లు మాత్రమే. కేప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సల్మాన్ ఆఘా సెంచరీలతో చెలరేగారు. రిజ్వాన్- 122, ఆఘా- 134 పరుగులు చేశారు.కాగా- ఈ మ్యాచ్‌లో టెంబా బావుమా పట్ల పాకిస్తాన్ ప్లేయర్లు వ్యవహరించిన తీరు విమర్శలకు కేంద్రబిందువు అయింది. బావుమా రనౌట్ అయినప్పుడు- అతని మీదికి దూసుకెళ్లారు సవూద్ షకీల్, కమ్రాన్ గులాం. సవూద్ షకీల్, కమ్రాన్ గులాం అయితే మరీనూ. నేరుగా బావుమా ముందు నిల్చొని సెలబ్రేట్ చేసుకున్నారు.

# డర్బన్స్ సూపర్ జెయింట్స్ నుండి కేశవ్ మహారాజ్ మాథ్యూ బ్రీట్జ్‌కీ, కేన్ విలియమ్సన్‌లతో లైవ్ మీట్ గ్రీట్

దానికి చెందిన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో డర్బన్స్ సూపర్ జెయింట్స్‌కు చెందిన అగ్రశ్రేణి స్టార్‌లతో ఇటీవలి స్ట్రీమ్‌ను పోస్ట్ చేయగా, ఇది క్రికెట్ అభిమానులకు రుచికరమైన విందుగా మారింది. వైజ్ జోకర్‌గా జట్టుకు నాయకత్వం వహిస్తున్న కెప్టెన్ కేశవ్ మహారాజ్, ఇటీవల కొత్త హాబీ (షూటింగ్)ను ఎంచుకున్న మాథ్యూ బ్రీట్జ్‌కీ, ఆరేళ్ల వయసులో ప్రొఫెషనల్ క్రికెటర్ కావాలని నిర్ణయించుకున్న కేన్ విలియమ్సన్, ఈ సీజన్‌లో తమ అనుభవం గురించి, తాము ప్రొఫెషనల్ క్రికెటర్లుగా ఎలా మారారు అని, క్రికెట్ భవిష్యత్తు, క్రీడ వెలుపల తమ ఆసక్తులను వెల్లడించారు. స్టార్‌లుగా మారిన చిన్నారులు ప్రతి ఆటగాడికి క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన ప్రయాణం ఉంటుంది, కానీ వాళ్ల కథలు అన్నింటిలో ఏదో ఒక ఉమ్మడి విషయం ఉంటుంది: అదే తాము ప్రొఫెషనల్ అథ్లెట్ అవ్వాలని గ్రహించిన క్షణం. కేశవ్ మహా రాజ్‌కు, ఈ క్షణం తన 7 సంవత్సరాల




వయసులో మొదటిసారి కింగ్స్‌మీడ్‌ను సందర్శించినప్పుడు కలిగింది. అప్పుడు అతను తనకు తాను ఇలా చెప్పుకున్నాడు: "నేను టీవీలో క్రికెట్ ఆడే వ్యక్తిగా అవ్వాలని కోరుకుంటున్నాను". కేన్ విలియమ్సన్‌కి కూడా ఇలాంటి అనుభవం ఎదురైంది. 7 లేదా 8 ఏళ్ల వయస్సులో, అతను మొదటి మ్యాచ్‌ను చూసేందుకు హాజరవడంతో పాటు, కూడా తీసుకున్నాడు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘంటసాల ది గ్రేట్ ఇట్స్ డిఫరెంట్ రిలీజ్




ఇవాళ చిన్న సినిమా సైతం ప్రపంచవ్యాప్తంగా ఒకే రోజు విడుదల అవుతోంది. కొన్ని సినిమాలైతే... ఒక రోజు ముందే విదేశాలలో ప్రదర్శింతమౌతున్నాయి. అయితే... అమర గాయకుడు ఘంటసాల బయోపిక్ కు రూటే సపరేట్ గా ఉంది. చాలా యేళ్ళ క్రితమే రూపుదిద్దుకున్న 'ఘంటసాల ది గ్రేట్' సినిమా ఎప్పుడో విడుదల కావాల్సింది. కానీ రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల ఈ సినిమా ప్రమోషన్స్ లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం పాల్గొని రిలీజ్ డేట్ పోస్టర్ ను లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాభినందనలు తెలిపారు.అయితే... నిన్నటి వరకూ 'ఘంటసాల' మూవీ విడుదల అవుతోందో లేదో తెలియని పరిస్థితి. ఆ సంశయానికి తెర దించుతూ దర్శక నిర్మాత సిహెచ్ రామారావు ఓ ప్రకటన గురువారం వెలువరించారు. దాని ప్రకారం 'ఘంటసాల' మూవీ ఒకే రోజున అన్ని కేంద్రాలలో కాకుండా... ఒక్కో జిల్లాలలో ఒక్కో తేదీని విడుదల కాబోతోంది. ఫిబ్రవరి 14న శ్రీకాకుళం జిల్లాతో ఈ చిత్ర ప్రదర్శన మొదలై...

## జర్నలిస్టుపై దాడి కేసు.. సుప్రీంలో మోహన్‌బాబుకు ఊరట

నటుడు, నిర్మాత మోహన్‌బాబు సుప్రీం కోర్టు ఊరట లభించింది. జర్నలిస్టు పై దాడి కేసు ముందస్తు బెయిల్ (కోరుతూ ఆయన సుప్రీంకోర్టు ఫిటీషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసును జస్టిస్ సుదాంశ్ దులియా ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా జర్నలిస్ట్‌పై జరిగిన దాడికి తాను బహిరంగంగా క్షమాపణ చెప్పానని.. నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని మోహన్ బాబు ధర్మాసనానికి చెప్పారు.విలేకరిపై మోహన్‌బాబు దాడి.. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మంచు మోహన్‌బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మోహన్‌బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య ఘర్షణల నేపథ్యంలో జల్‌పల్లిలో ఉన్న మోహన్‌బాబు ఇంటికి న్యూస్ కవరేజీ కోసం వెళ్లిన తనపై మోహన్‌బాబు దాడి చేశారని పేర్కొంటూ జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కొట్టివేసింది.గత ఏడాది డిసెంబరు 10న మోహన్ బాబు తనయుడు మంచుమనోజ్ విజ్ఞప్తి మేరకు ఆయన వెంట మీడియా మోహన్‌బాబు ఇంటికి రాగా



ఆయన ఒక విలేకరి దగ్గరున్న మైక్‌ను లాక్కొని తల మీద కొట్టారు. తీవ్ర గాయాల పాలైన విలేకరిని ఆస్పత్రిలో చేర్చారు. రాచకొండ పోలీసులు మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసుకుసంబంధించి కోర్టులో వాదనల సందర్భంగా జర్నలిస్టు రంజిత్ తరపు న్యాయవాది వాదిస్తూ, మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వరాదని కోరారు. జర్నలిస్టుపై దాడి చేయడమే కాకుండా గొంతు పట్టి నులిమారని చెప్పారు. ఈ మేరకు ఇరు వర్గాలు అఫిడవిట్లు దాఖలు చేశాయి. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు కావడంతో డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసే అవకాశం లేదు. దీంతో ముందస్తు బెయిలు కోసం ఆశ్రయించారు

# ప్రభాస్ మూవీలో బాలీవుడ్ స్టార్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న చిత్రాల్లో హను రాఘవపూడి డైరెక్షన్ లో చేస్తున్న ఫౌజీ మూవీ ఒకటి. సీతారామం చిత్రంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ హను రాఘవపూడి. ఆయన తదుపరి చేస్తున్న చిత్రం ఇదే కావడంతో హను-ప్రభాస్ కాంబినేషన్ పై ఇండస్ట్రీతో పాటు అటు ఫ్యాన్స్ లోనూ విపరీతమైన అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో కొత్త కథానాయిక ఇమాన్వి ని హీరోయిన్ గా తీసుకున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ అప్డేట్ వచ్చింది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అనుపమ్ ఖేర్ ఈ సినిమాలో ఓ కీలక రోల్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో పోస్ట్ చేశారు." నా 54 వ చిత్రానికి సంబంధించిన సమాచారాన్ని ఇక్కడ తెలియజేసేందుకు నేను



చాలా సంతోషిస్తున్నా. ఈ సినిమాను నేను బాహుబలి ఆఫ్ ఇండియన్ సినిమా ప్రభాస్ తో కలిసి నటిస్తున్నా. ఈ చిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమాకు నా స్నేహితుడు సుదీప్ ఛటర్జీ.. డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ గా పనిచేస్తున్నారు" అని అనుపమ ఖేర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తో పాటు ప్రభాస్ తో కలిసి దిగిన ఫొటోను ఆయన షేర్ చేశారు. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అయ్యాయి. ఈ ఫొటోలో ప్రభాస్ స్టైలిష్ లుక్ తో ఆకట్టుకున్నారు. ఆయన గడ్డం, హెయిర్ క్రాఫ్ స్టయిలిష్ గా ఉంది. దీంతో ఫ్యాన్స్ ఈ పిక్ ను తెగ షేర్ చేస్తున్నారు.థియేటర్‌లో ఎక్కువ రోజులు ఆడి ప్రపంచ రికార్డు నెలకొల్పిన తెలుగు సినిమాఇక ప్రభాస్ ప్రస్తుతం రాజాసాబ్ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న విడుదల కానుంది. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ ప్రభాస్ 25వ సినిమాగా తెరకెక్కుతోంది. ఈ మూవీతోపాటు నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2, ప్రశాంత్ నీల్ నటిస్తున్నారు.

# ఆటోలో సైలెంట్ గా సమంత ప్రయాణం..

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ సమంత.. ప్రస్తుతం దక్షిణాదిలో ఉన్న అగ్ర కథానాయికల్లో ఒకరు. ఏమాయె చేసావే సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకున్నారు. ఆ తర్వాత మహేశ్, నాగార్జున, ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోస్ తో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అక్కినేని నాగచైతన్యతో 2010లో నటించిన మొదటి సినిమా ఏమాయ చేసావే చిత్రంతో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది.కొద్దికాలానికి పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో వీరి ఎంగేజ్ మెంట్ 29 జనవరి 2017న హైదరాబాద్ లో జరిగింది. ఇక వీరి పెళ్లి గోవాలో హిందూ సంప్రదాయ పద్ధతిలో అక్టోబరు 6, 2017న అంగరంగ వైభవంగా జరిగింది.

వివాహం తర్వాత అక్కినేని సమంతగా తన పేరును మార్చుకున్నారు. పెళ్లి తర్వాత కూడా కొన్ని సినిమాల్లో నటించారు సామ్. ఆ తర్వాత చైతూ, సమంతల మధ్య మనస్పర్థలు రావడంతో వాళ్లిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్లు అక్టోబరు 2, 2021లో తెలిపారు. ఆ తర్వాత విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం తన తల్లి వద్దే సమంత ఉంటున్నారు. అయితే సమంత ముంబయికు మకాం మార్చినట్లు సమాచారం. సమంత ఆటోలో ప్రయాణం..అయితే తాజాగా సమంత ఆటోలో ప్రయాణించారు. ముంబైలోని రోడ్లపై ఆటోలో



సరాదాగా చక్కర్లు కొట్టడం బాలీవుడ్ బ్యూటీస్ కు మామూలే. ఇప్పుడు ఆ జాబితాలోకి సమంత చేరారు. ఆమె ముంబైలోని రోడ్లపై ఆటోలో చక్కర్లు కొట్టారు. అందుకు సంబంధించిన వీడియోను ఆమె సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు తీసిన వీడియోకు నటి రకుల్ ప్రీత్ సింగ్ నటించిన మేరే హస్బెండ్ కీ బీవీ సినిమాలోని పాటను యాడ్ చేశారు.

ఇక 2013లో శాకుతలం, ఖుషీ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన సమంత ఆ తర్వాత తెలుగులో సినిమాలను తగ్గించారు. ప్రస్తుతం ముంబైలో నివాసం ఉంటున్నట్లు సమాచారం.

# నాగ చైతన్య అలా... సమంత ఇలా.. అసలేం జరిగింది

పాత జ్ఞాపకాలను తవ్వుకోవడం అని కాదు గానీ... ఓల్డ్ హాబిట్స్ డై హార్డ్ అన్నట్టుగా కొందరు జీవితంలో కొన్ని సంఘటనలను, వ్యక్తులను అంత త్వరగా మర్చిపోలేరు. మరీ ముఖ్యంగా ప్రేమించి పెళ్ళి చేసుకుని, ఆ పైన విడాకులు తీసుకున్న వారైతే... ఏదో సందర్భంలో గత కాలపు రోజులను తలుచుకుంటూనే ఉంటారు. అక్కినేని నాగచైతన్య సమంత అందుకు భిన్నం కాదనే చెప్పాలి. 2017లో ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంట... 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య 'తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ'ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు



తీసుకున్నాం' అని స్పష్టం చేశాడు.తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాల వివాహం చేసుకున్న సాగిపోతున్నాడు.

## పవన్ కళ్యాణ్ దగ్గర చాలా నేర్చుకోవాలి

పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు.నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని



వివరించారు.'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హార్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం" అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు.

## సోషల్ మీడియా వేధింపులపై పృథ్వీరాజ్ ఆగ్రహం

సోషల్ మీడియాలో తనను, తన కుటుంబ సభ్యులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సినీ నటుడు పృథ్వీరాజ్ బుధవారం సైబర్ క్రైం కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఓ నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై చేసిన వ్యాఖ్యలతో తనను వైసీపీ సోషల్ మీడియా టార్గెట్ చేసిందన్నారు. ప్రేక్షకులను నవ్వించడానికే అలా మాట్లాడాను తప్ప ఎవరినీ ఉద్దేశించి ఆ వాఖ్యలు చేయలేదన్నారు. వైసీపీకి చెందిన అనిల్ సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టి వేధించడమే కాకుండా ఇతరులతో కూడా



అసభ్యకరమైన పోస్టింగులు పెట్టిస్తున్నాడని, ఫోన్‌లో తిట్టిస్తున్నాడని పృథ్వీరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో తన ఫోన్ నంబర్ పెట్టి వేధింపులకు గురిచేశారని, రోజుకు 1800 కాల్స్ వరకు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు తాళలేక తాను ఆస్పత్రి పాలయ్యానని, ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చినవారిని నవ్వించడానికి సినిమా డైలాగ్ చెప్పానని, అది తప్పు అన్నట్లుగా తనను, తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి నీచమైన పదజాలంతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంపై త్వరలో ఏపీ హోం మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. తనను వేధించిన వారిపై రూ.కోటి పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల పృథ్వీరాజ్ లైలా సినిమా ఈవెంట్‌లో చేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861